بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు:
సయ్యద్ రసూల్
నియాజ్

ఉపసంపాదకులు:
ముహమ్మద్
అక్బర్

# బదర్
తెలుగు వార పత్రిక
Weekly
BADAR
Qadian
Telugu

www.akhbarbadrqadian.in

సంపుటి 5
సంచిక 18
వార్షిక చందా 500/-రూ॥

**30 ఏప్రిల్ 2020, 06 రమజాన్ 1441, హి.ఖ, 30 షహాదత్ 1399, హి.శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! (ఆమీన్).

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

رَبَّنَا فَاغۡفِرۡ لَنَا ذُنُوۡبَنَا
وَکَفِّرۡ عَنَّا سَیِّاٰتِنَا
وَتَوَفَّنَا مَعَ الۡاَبۡرَارِ۝

" ఓ మా ప్రభువు! మా పాపాలను క్షమించుము. మేము చేసిన దోషములను తుడిచి వేయుము. మమ్ము ధర్మాత్ములుగా మరణము నిమ్ము" (ఆలే ఇమ్రాన్: 194).

**మా కాన అల్లాహు ముఅజ్జిబహుం వ హుం యస్తఘ్ఫిరూన్**
**అందుకే ఒకవేళ మీరు ఆ దేవుని ఉక్రోశం నుండి కాపాడబడాలని భావించినచో అధికముగా అస్తఘ్ఫార్‌లు చేయండి.**
**ఏదేని కష్టము రాక ముందే దుఆలు చేయువారిని, అస్తాఘ్ఫార్‌లు చేయువారిని, దాన ధర్మాలు చేయు వారిని అల్లాహ్ తాలా కరుణించును. దైవ ఉక్రోశము నుండి కాపాడును.**
**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

### దైవ ఉక్రోశమునకు, తీవ్ర కష్టాలకు అస్తఘ్ఫార్ శరణముగా పనిచేయును.

ప్లేగ్ వ్యాధి స్వయముగా తీవ్రమైన దైవ ఉక్రోశమే గాని అంతకు మించిన మరో ఉక్రోశము కూడ గలదు. అది మరో దైవ ఉక్రోశము. అది ఈ ప్లేగ్ వ్యాధి కన్న భయంకరమైనది. మహిళలైనను, పిల్లలైన వేరు చేయబడుతారు. గృహాలను వదిలి వేయాలని ఆదేశించబడుతుంది. ఆ వ్యాధిని మరియు అప్పటి చట్టాన్ని ఊహించుకున్నచో నా మనస్సు తీవ్ర బాధకు గురవుతుంది. తహాజ్జుద్ నమాజ్‌లో నేను ఆ వ్యాధి గురించి దుఆ చేయగా, ఇన్నల్లాహా లా యుఘయ్యిరు మా బి ఖౌమిన్ హత్తా యుఘయ్యిరూ మా బి అన్ఫుసిహిం అని దైవవాణి అందినది. కావున బహుశా నా ఆలోచనలు గతంలో అవతరించిన దైవవాణి వైపు " ఓ పిడుగు ఆకాశం నుండి పడకుము అని ఎవరు అనగలరు" మళ్ళుతున్నాయి.

నేను మీకు తెలియజేయునదేమనగా, ఏదేని కష్టము రాక ముందే దుఆలు చేయువారిని, అస్తాఘ్ఫార్‌లు చేయువారిని, దాన ధర్మాలు చేయు వారిని అల్లాహ్ తాలా కరుణించును. దైవ ఉక్రోశము నుండి కాపాడును. నా ఈ ఉపదేశాలను కథలుగా భావించకుము. నేను దేవుని సహాయంతో తెల్పుచున్నాను. మీ స్థితిగతులను పరిశీలించుకోండి. మీరు కూడ దుఆలు చేస్తూ మీ మిత్రులకు కూడ దుఆలు చేయమని తెలియజేయండి. దైవ ఉక్రోశమునకు, తీవ్ర కష్టాలకు అస్తాఘ్ఫార్ ఒక శరణము వలే పని చేయును. పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా ఈ విధముగా తెలియజేశాడు. మా కాన అల్లాహు ముఅజ్జిబహుం వ హుం యస్తఘ్ఫిరూన్ (అన్ఫాల్: 34) అందుకే ఒకవేళ మీరు ఆ దేవుని ఉక్రోశం నుండి కాపాడబడాలని భావించినచో అధికముగా అస్తఘ్ఫార్‌లు చేయండి.

అట్టి వ్యాధిలో చిక్కుకున్న వారిని వేరొక ప్రాంతానికి తరలించు అధికారము ఆయా ప్రభుత్వాలకు ఉండును. అలా వేరు చేయబడిన వారు ఒక విధముగా సమాధులలోనే ఉన్నట్లు. ధనికులు, పేదలు, పురుషులు, స్త్రీలు, యువకులు, వృద్ధులు అనే బేధాభావాలు ఉండవు. కావున దేవుడు అలా చేయకుండును గాకా! ఒకవేళ మీరు ఉన్నటు వంటి ప్రాంతములో అలాంటి మహామ్మారి వ్యాపించినచో ప్రభుత్వ ఆదేశాలను పాటించు వారిలో అందరి కన్న ముందు మీరే ఉండాలని నేను మీకు ఉపదేశిస్తున్నాను.

అనేక చోట్ల పోలీస్ వారితో వాగ్వివాదానికి దిగినట్లు నేను విన్నాను. నా దృష్టిలో ప్రభుత్వ ఆదేశాలకు భిన్నముగా నడుచుకోవడం ద్రోహం అనబడును. అతి పెద్ద నేరమగును. హాఁ మంచి స్వభావం గల వారిని, మత సామరస్యతలను కల్గి యున్నవారిని, దేశంలో కొనసాగుచున్నటు వంటి ఆచారాలు, సాంప్రదాయాలను గూర్చి, ధార్మిక నిబంధనలను గూర్చి అవగాహాన ఉన్నవారిని అధికారులుగా నియమించడం ప్రభుత్వ బాధ్యత. మొత్తానికి మీరు ఆ చట్టాలను అనుసరించుము. ఆపై మీ మిత్రులకు, మీ పొరుగు వారికి ఆ చట్టాల వలన కలుగే ప్రయోజనాలను తెలియపర్చుము. నేను పదే పదే మీకు తెలియజేయునదేమనగా, దుఆలు చేయు సమయమిదే నని నాకు అర్థమవుతుంది. ఆ మహామ్మారి పంజాబ్ వైపు మళ్ళింది. అందుకే ప్రతి ఒక్కరిని జాగరుకులను చేయడం, మేల్కొపడం, దుఆలు చేయమని చెప్పడం, తౌబహ్‌లు చేయమని సూచించడం తప్పనిసరి. పవిత్ర ఖుర్ఆన్‌తో తెలియునదేమనగా దైవ ఉక్రోశం తలపై వచ్చిపడినచో ఆ తరువాత తౌబహ్‌లు చేసిన ఆ ఆపద నుండి కాపాడబడలేరు.

### దైవ ఉక్రోశం నుండి కాపాడబడు విధానం:

అందుకే దైవ ఉక్రోశం తలపై వాలి తౌబహ్ ద్వారమును మూసి వేయక ముందే తౌబహ్‌లు చేయండి. ప్రాపంచిక చట్టాలకు అంతగా భయపడినప్పుడు మరి దేవుని చట్టాలకు భయపడక పోవడంలో గల కారణమేమిటి?. ఆపద తలపై వచ్చిపడినచో దానిని అనుభవించవలసి ఉంటుంది. కావున ప్రతి ఒక్కరు తహాజ్జుద్ కొరకు మేల్కొనగలరు. మరియు 5 పూటల నమాజ్‌లలో కూడ దుఆయే ఖునూత్‌ను పఠించగలరు. దేవునికి కోపమును కల్గించునట్టి ప్రతి పనిని పూర్తిగా వదిలి వేయండి. తౌబహ్ అనగా అన్ని రకాల చెడులను మరియు దేవుని కోపానికి గురిచేయునట్టి పనులన్నింటిని విడనాడి స్వచ్ఛమైన మార్పును కలుగజేసుకోండి.

### ఖాదియాన్ దారుల్ అమాన్‌లో ఉపశాఖల వార్షిక సమావేశాల నిర్వాహణ:

**సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ కరుణతో భారతదేశపు ఉపశాఖల (అన్సారుల్లాహ్, ఖుద్దాముల్ అహ్మదియ్య, లజ్నా ఇమాఅల్లాహ్) వార్షిక ఇజ్తిమాల కొరకు 16,17,18 అక్టోబర్, 2020 తేది (శుక్రవారం, శనివారం, ఆదివారం)లను అనుమతించ్చారు.**

**కావున ఉపశాఖలకు చెందిన సభ్యులు మరియు సభ్యురాల్లందరు ఖాదియాన్ దారుల్ అమాన్‌లోని ఆధ్యాత్మిక వాతవరణంలో నిర్వహించే ఈ వార్షిక సమావేశంలో పాల్గొనుటకు నేటి నుండే దుఆలు చేస్తూ సంకల్పంతో సన్నహాలు ప్రారంభించగలరు. ఈ సమావేశములు శిక్షణకు ఎంతో ఉపయోగపడును.**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం :**

**ఇమామ్ మహ్దీ అన్వేషణలో ఇస్లాం ప్రపంచము :**

అల్లాహ్‌తాల సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతముల్ అన్బియా పదవిపై నియమించి, సంపూర్ణ, శాశ్వత ధర్మశాసనమైన పవిత్ర ఖుర్‌ఆన్ నొసంగి ప్రపంచము మొత్తమునకు కరుణామయునిగా చేసి పంపెను. ఫలితముగా ప్రకాశవంతమైన ఇస్లాం శిక్షణాకాంతులు ప్రపంచ అధిక భాగమును తన ఒడిలో చేర్చుకొనెను. హజ్రత్ మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత వారి ఉత్తరాధికారులు, ధర్మసంస్కర్తల ద్వారా సుమారు వెయ్యి సంవత్సరముల వరకు ఈ శాంతిభద్రతలనిచ్చు శిక్షణ ప్రజ్వలించెను, రానురాను ముస్లింలు పవిత్ర ఖుర్‌ఆన్ భోధనలను, ప్రవక్త పద్దతులను విస్మరించి దుష్కార్యములలో మునిగిన ఫలితముగా, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి "ఇస్లాం నామ మాత్రముగా మిగులును, పవిత్ర ఖుర్‌ఆన్ పదాల రూపంలో నుండును, వైభవోపేతమైన మస్‌జిద్‌లు నిండియుండును కాని దార్శనికత లోపించును. వారి మత గురువులు, భూమిపై అధములుగా పరిగణింపబడుచుందురు, ఉపద్రవము, ద్రోహము వారి నుండే పుట్టి వారివైపే తిరిగిపోవును" (మిష్కాత్ కితాబుల్ ఇల్మ్) పూర్తయ్యెను.

ముసల్మానుల భయాందోళనలను పారద్రోలుటకు మరియు వారి మనోధైర్యం కొరకు ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వెనువెంటనే ఒక శుభవార్త కూడా అందించియుండిరి. అనగా ఇట్టి ఉపద్రవ కాలమునందు విశ్వాసము కృత్తికా నక్షత్రమునకు చేరియుండినను, అప్పుడు పారసీకులలో నుండి ఒక వ్యక్తి లేదా కొందరు ఆ విశ్వాసమును అచటినుండి తెచ్చి లోకుల హృదయాలలో స్థాపింతురు.

ముస్లిం సోదరులారా! విశ్వాసమును కృత్తికా నక్షత్రమునుండి తెచ్చు వ్యక్తినే హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ అని పిలిచిరి. కనుక ఇబ్నెమాజలో ఇట్లు హదీసుగలదు "లల్ మహ్దియ్యు ఇల్లా ఈసా" అనగా మహ్దీ, మసీహ్ రెండు ఒకరి బిరుదులే. ఈ అంతిమ కాలపు వాగ్దాత్తను న్యాయ నిర్ణాయకులుగా, న్యాయమును స్థాపించువారిగా, శిలువను రూపుమాపు వారిగా నుడివిరి. అతని కాలము నందు ఖడ్గయుద్ధములు నిషేధించబడునని వార్తనిచ్చుచూ ఇట్లు తెలిపిరి. "యజహుల్ హర్‌భ్" (బుఖారీ షరీఫ్ చూడుడు) అనగా ఆ యుగము కేవలము హృదయాలను పరిశుభ్రపరచి, శాంతిభద్రత నిచ్చు పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలను ప్రచారము చేయు కాలమై యుండును, సత్యవంతులైన ఇమామ్ మహ్దీ ఆగమనము తరువాత, రమజాన్ మాసము నందు చంద్రునికి గ్రహణ తేదీలలో మొదటి రాత్రి, సూర్యునికి గ్రహణ తేదీలలోని మధ్య రోజు గ్రహణమేర్పడునని కూడా శుభవార్త నిచ్చియుండిరి. (దారెఖుత్నీ)

రెండు వేల సంవత్సరముల ముందు హజ్రత్ ఏసుక్రీస్తు ఇస్రాయిల్ సంతతి వైపు ప్రవక్తగా పంపబడియుండిరను విషయం తెలిసినదే. పవిత్ర ఖుర్‌ఆన్, సత్యహదీసుల ద్వారా వారు మరణించిరని ఋజువైనది. శుభవార్త నియ్యబడిన మసీహ్ మౌవూద్ వాస్తవమునకు ఇస్లాం సాంప్రదాయములోని వాడై హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దాస్యత్వములో పంపబడును. అతనిని గూర్చిన ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశమిది. అనగా "ఓ ముస్లిం జనులారా! మీరతనిని ఎప్పుడు చూచిననూ శీఘ్రగతిలో అతని శిష్యత్వములో చేరుడు. అతనిని చేరుటకు మంచు దిబ్బలు మోకాళ్ళతో దాటవలసి వచ్చిననూ వెనుకాడకుడు, ఎందుకనగా అతడు అల్లాహ్ వాగ్దాత్త అయిన మహ్దీ".

కావున పదమూడవ శతాబ్దాంతములో అనేకమంది ధర్మపండితులు అల్లాహ్‌తో జ్ఞానము పొంది ఇమామ్ మహ్దీ వచ్చు కాలమును తెలిపియుండిరి.

అందులకే హజ్రత్ షాహ్ వలియుల్లాహ్ గారు ముహద్దిస్ దహల్వీ రహమతుల్లాహి అలైహి ఇట్లు నుడివిరి. "ప్రళయ దినము ఆసన్నమైనది. ఇమామ్ మహ్దీ వచ్చుటకు సంసిద్ధముగా నున్నారు" అను విషయమును వైభవోపేతమైన నా అల్లాహ్ నాకు తెలిపెను (తఫ్‌హీమతే ఇలాహియ్యా)

ప్రియ సోదరులారా! అల్లాహ్ తాలా తమ వాగ్దానాలు, తమ ప్రియుడైన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వివరించిన భవిష్యవాణులనన్నింటిని అనుసరించి పదునాల్గవ శతాబ్దారంభములో హజ్రత్ మిర్జాగులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాంను మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ పదవి నొసంగి పంపించెను. వారిట్లు ప్రకటించిరి.

"నేను అతని వైపు నుండి మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్‌నని, బహిర్గత, అంతర్గత స్పర్థల నిర్ణాయకుడినని నాకు అల్లాహ్ పవిత్ర పరిశుద్ధ సువార్త తెలిపెను". (అర్బయీన్ మొదటి భాగము, పుట 3, రుహానీ ఖజాయిన్ సంపుటి 17, పుట 345)

వీరు క్రీ.శ. 1835 సంవత్సరము 1250 హిజ్రీలో జన్మించిరి. క్రీ.శ.1889లో అల్లాహ్ ఆజ్ఞానుసారము బైఅత్ గైకొనుట ప్రారంభించిరి. దాని కొరకు పది నిబంధనలను సూచించిరి. వాటిలో అల్లాహ్ తప్ప మరొకరిని ఆరాధించరాదని, అల్లాహ్, ప్రవక్త ఆదేశాలను అనుసరించవలెనని, పవిత్ర ఖుర్‌ఆన్‌ను పూర్తిగా స్వీకరించవలెనని, ప్రతి రోజు ఐదు పర్యాయములు నమాజ్ నలుపవలెనని హజ్రత్ ముహమ్మద్ (సల్లం) మేలును జ్ఞప్తియందుంచుకొని దురూద్ పంపవలెనని, మానవ సేవలో నిమగ్నమై యుండవలెనని ఇస్లాం నియమములను వివరించిరి.

వీరు క్రీ.శ. 1891లో ఇమామ్ మహ్దీ, మసీహ్ మౌవూద్‌నని ప్రకటించిరి. వీరి సత్యనిరూపణ కొరకు అల్లాహ్ తాలా అనేక సంకేతములను చూపెను. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వివరించిన సూర్యచంద్రగ్రహణముల సంకేతములు తూర్పు దేశాలలో క్రీ.శ. 1894లోని రమజాన్ మాసములో పశ్చిమ ప్రపంచములో క్రీ.శ. 1895 లోని రమజాన్ మాసమునందు బహిర్గతమైనవి. దీనిని లక్షలాది మంది చూచిరి. అనేక పత్రికలు ప్రచురించి చర్చించినవి.

అజ్ఞాన ముస్లింలను తప్పుద్రోవ పట్టించుటకు వారిలో అనుమానాలు పుట్టించుటకు నవూజు బిల్లాహ్ అహ్మదీయులు, హజ్రత్ ముహమ్మద్ రసూల్లల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతమున్నబియ్యీన్ అని విశ్వసించరని, వీరి కలిమా, ఖిబ్లా, ఖుర్‌ఆన్ మొదలగునవి వేరని, నిందారోపణలు చేయుచూ, బూటకములు పలుకు వారి విషయమును కూడా స్పష్టపరచుట చాలా అవసరము.

జమాఅతే అహ్మదియ్యా స్థాపకులు హజ్రత్ మిర్జాగులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం ఇమామ్ మహ్దీ, మసీహ్ మౌవూద్‌గా సంప్రదాయ సందేశహరుల స్థానము, అల్లాహ్ నుండి పొందిన సువార్త, సంభాషణలను గూర్చి ఇట్లు నుడివిరి.

"ఈ గౌరవ స్థానము కేవలము హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించుట వలననే నాకు లభించినది. నేను ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాజములో లేని వాడనై, వారిని అనుసరించనిచో, నా కర్మలు ప్రపంచములో నున్న పర్వతములకు సమానమున్నను ఈ గౌరవస్థానము, అల్లాహ్‌తో మాటలాడు భాగ్యము లభించేది కాదు, ఎందుకనగా ఇప్పుడు ముహమ్మద్ ప్రవక్తృత్వము తప్ప ప్రవక్తృత్వములన్నియు అంతమైనవి, ధర్మ శాసనము కలిగిన ప్రవక్త ఎవరూ రాలేరు కానీ ధర్మ శాసనమునకు లోబడి నడుచుకోగల ప్రవక్త రాగలడు, అట్టి స్థితిలో వచ్చిన వారు ఇస్లాం సమాజములో నున్నవారగుదురు, గనుక నేను ఆ సమాజములోని వాడను, సందేశహరున్ని కూడ". (తజల్లియాతె ఇలాహియ్యహ్ – రుహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 411)

ఈ విధముగనే వీరు అల్లాహ్ ఆజ్ఞానుసారము (సూక్తి 56, అధ్యాయము అన్నూరు) ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము ప్రకారము ప్రవక్తృత్వ సంప్రదాయపు ఉత్తరాదికారత్వముకు పునాది వేసిరి. అది వాస్తవమునకు సత్యమైన ఇస్లామియా ఖిలాఫత్ మరియు ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖిలాఫత్ నీడ దానిని గురించి వారు "ఈ ఖిలాఫత్ ప్రళయము వరకు కొనసాగునని" (ఇన్షాఅల్లాహ్) నుడివియుండిరి.

నేటి ఇస్లామి విశ్వవ్యాపిత సోదర భావము, భాతృత్వము, జమా అతే అహ్మదియ్యకు ఖిలాఫతే అహ్మదియ్య ద్వారా లభించిన గొప్ప భాగ్యము, ఫలితముగా తూర్పు, పశ్చిమముననున్న అహ్మదియ్యులందరు ఒక శరీరమునకు సంబంధించిన ప్రాణము వలె ఒక పిలుపుపై నిలుచుదురు, కూర్చుందురు, వాస్తవమునకు ఇదియే ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెచ్చిన నిజమైన ఇస్లాం. కనుక రండి! ముందుకు సాగండి! అల్లాహ్ యొక్క ఈ పిలుపును మీరు అందుకోండి! దీనిని సాధించుటకై ప్రార్థనల ద్వారా సహాయము పొందుచూ, "మాకు సన్మార్గం చూపుము" అను దు:వాను తరచుగా చదువుటచాలా అవసరము, ఎందుకనగా 14వ శతాబ్దము గడిచి పోయి 15వ హిజ్రి శతాబ్దము 35 వ సంవత్సరము సాగుచున్నది. అందువలననే జమాఅతె అహ్మదియ్యా స్థాపకులు చాలా బాధపడుచూ ఇట్లు నుడివిరి.

మరొకరు గాక మసీహ్ ఆసన్నమైయ్యే సమయమిదే ! నేను రానిచో
మరెవరైనా వచ్చేవారు!!
ఓ జాతి ప్రజలారా! రండి సూర్యుడుదయించెను. ఎంతకాలమని ఆ
అంధకారకూపంలో రాత్రింబవళ్ళు కూర్చుందురు.

# అమూల్యమైన సందేశం

అల్లాహ్ తాలా దుఆ అనే ఒక గొప్ప ఆయుధమును మనకు అనుగ్రహించాడు. ఆ ఆయుధం ద్వారనే మనము అల్లాహ్ తాలా శరణమును పొందుటకు ఎక్కువగా ప్రయత్నించాలి.

అందుకే నేను సలహాలు, అభిప్రాయాలను సేకరించిన తరువాత జుమా ప్రసంగంకు బదులు నా కార్యాలయము నుండే ఒక ప్రత్యేక సందేశ రూపంలో మిమ్ము పలకరించాలని, మీమ్ము ఉద్దేశించి సంభోదించాలని నిర్ణయించుకున్నాను.

జమాఅత్ సభ్యులు తమ తమ గృహాలలోనే సామూహికముగా నమాజ్‌లు సల్పుటకు తగిన ఏర్పాట్లు చేసుకోవలెను. జుమా నమాజ్‌ను కూడ కుటుంబ సభ్యులు కలసి చదువు కోవచ్చును.

మల్ఫూజాత్ లేదా జమాఅత్ పుస్తకాలు లేక హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచనలు లేదా అల్ ఫజల్ మరియు అల్ హకమ్‌లలో నుండి గాని మరేదేని సంచికలలో నుండి గాని కొన్ని ఉపదేశములను చదివి వినిపించి జుమా నమాజ్ చేసుకోవచ్చును. కుటుంబ సభ్యులలో యుక్త వయస్సుకు వచ్చిన బాలుడు గాని, పురుషులు గాని జుమా నమాజ్‌లు చదువించ వచ్చును. అదే విధముగా ఇతర నమాజ్‌లు కూడ చదువించ వచ్చును. మొత్తానికి చాలా కాలం వరకు జుమా నమాజ్‌లను వదిలి వేయ కూడదు.

ఇళ్ళలో ఖుత్బా ఇవ్వడం కొరకు, జుమా నమాజ్ చదువించడం కొరకు ప్రజలు ఏర్పాట్లు చేసుకుంటారు. ఈ క్రమంలో వారు పుస్తకాలను అధ్యాయనం చేస్తూంటారు. ఫలితముగా వారి విజ్ఞానం పెరుగుతుంది.

కావున మనం కూడ మన కుటుంబ పరిస్థితులను, మన వ్యక్తిత్వంను మెరుగు పర్చుకుంటూ, పిల్లలకు మంచి బుద్దులు నేర్పిస్తూ జీవనంను కొనసాగించుటకు ప్రయత్నించాలి.

ఎం.టి.ఏ లో కూడ మంచి మంచి కార్యక్రమాలు ప్రసారం చేయబడుతాయి. ఆయా కార్యక్రమాలను కుటుంబ సభ్యులందరు కలసి తిలకించుటకు కూడ కొంత సమయాన్ని కేటాయించాలి.

అదే విధముగా ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్యం కొరకు నిర్దేశించిన సూచనలను, విధానాలను తప్పకుండా పాటించుటకు ప్రయత్నించాలి.

అన్నింటిని మించి ఎక్కువగా దుఆలు చేయవలెను. దుఆల ద్వారనే మనం అల్లాహ్ తాలా అనుగ్రహాన్ని పొందగలము. మన శారీరక, మానసిక స్థితులను మెరుగు పర్చుకోగలము.

మీ మీ గృహాలలో సామూహికంగా నమాజ్‌లను సల్పడంను అలవర్చుకోండి. ఫలితముగా నమాజ్ సలుపడం తప్పనిసరి అనియే గాకుండా సామూహికముగా సలుపడం తప్పనిసరి అనే విషయం కూడ మీ పిల్లలకు అర్ధమవుతుంది.

అల్లాహ్ తాలా ఈ వ్యాధి నుండి ప్రపంచాన్ని త్వరగా కాపాడుగాకా!, ప్రపంచీకులందరు మానవత్వ విలువలను పాటించునట్లు చేయుగాకా!, అందరిని తమ సృష్టికర్తను గుర్తించునట్లు చేయుగాకా!, అల్లాహ్ తాలా మనందరికి ఇందుకు అవకాశంను కల్పించుగాకా!.

**సయ్యిద్నా అమీరుల్ మూమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 27 మార్చి 2020 ( 27 అమాన్ 1399 హి.ష) తేదీన ఖిలాఫత్ కార్యాలయము నుండి అందించిన అమూల్యమైన సందేశం.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

నేడు వ్యాపిస్తున్నటువంటి అంటువ్యాధులు, వైరస్‌ల వలన ప్రభుత్వాలు కొన్ని నిబంధనలను విధించాయి. ప్రపంచములో ఉన్నటువంటి అనేక దేశాల ప్రభుత్వాలతో పాటు ఇక్కడి ఇంగ్లాండ్ ప్రభుత్వం కూడ మస్జిద్‌లలో సామూహిక నమాజ్‌లు సలుపకూడదని, ఒకవేళ సామూహిక నమాజ్‌లు సలుపడం అనివార్యమైనచో ఇద్దరు, ముగ్గురు అది కూడ సమీప బంధువులు కలసి సలుపు కోవచ్చని నిబంధనలను విధించాయి. కాని ఈ విషయంలో ఇప్పటి వరకు అధికారికముగా ఎలాంటి స్పష్టమైన ఆదేశాలు జారి కాలేదు. మొత్తానికి ఈ ప్రభుత్వ సూచనలను కొందరు ఒక విధముగా, మరికొందరు మరొక విధముగా అర్ధం చేసుకొంటున్నారు. నేను ముందుగా తెల్పినట్లు సమీప బంధువులకే అనుమతి గలదని కొందరు భావించగా, మరి కొందరు మిత్రులు లేదా పొరుగు వారు కలిసి సలుపవచ్చునని భావిస్తున్నారు. కావున ఇలాంటి భిన్న పరిస్థితులలో అధికారికముగా ఒక స్పష్టమైన ఆదేశము వెలువడనంత వరకు జుమా నమాజ్ చదువడం సమంజసం కాదు. ఎందుకనగా జుమా నమాజ్ కూడ కొన్ని విషయాలలో స్పష్టతను కోరుతుంది. అందుకే నేను సలహాలు, అభిప్రాయాలను సేకరించిన తరువాత జుమా ప్రసంగంకు బదులు నా కార్యాలయము నుండే ఒక ప్రత్యేక సందేశ రూపంలో మిమ్ము పలకరించాలని, మీమ్ము ఉద్దేశించి సంభోదించాలని నిర్ణయించుకున్నాను. కావున ఈ శుక్రవారం సాంప్రదాయ బద్ధముగా జుమా నమాజ్ సలుపబడదు.

పైగా ప్రతి శుక్రవారం ఎం.టి.ఏ మాధ్యమంతో వర్తమాన ఖలీఫా గారి జుమా ప్రసంగంను ప్రత్యక్ష ప్రసారం ద్వారా వినడం అహ్మదీయులకు అలవాటు అయిపోయింది. ఈ క్రమంలో ఒకవేళ నేను ఈ శుక్రవారం జమాఅత్ సభ్యులనుద్దేశించి సంభోదించనిచో అనేకులు నిరాశ, నిస్పృహలకు గురవుతారు. ఆపై రకరకాలుగా ఆలోచిస్తూ ఆవేదన చెందుతుంటారు. అందుకోసమే ఏదో ఒక విధముగా జమాఅత్ సభ్యులనుద్దేశించి, వారిని సంభోదించడమే నేను ఉత్తమమని భావించాను. అందుకోసము నేను కార్యాలయములో కూర్చోని ఒక సందేశ రూపంలో మీ ముందు సంభాషించు విధానాన్ని ఎంచుకున్నాను.

మొత్తానికి నేను ముందుగా తెల్పినట్లుగా ఈ రోజు జుమా నమాజ్ మేము సలుపడం లేదు. రాబోవు జుమాల కోసం ఏ విధానాన్ని అనుసరించవలసి ఉంటుందో ఆ విషయమును గూర్చి ఇన్షా అల్లాహ్ తరువాత తెలియ జేయ బడును. చాలా కాలం పాటు మనం జుమాలను సలుపకుండా వదిలివేయలేము. నేను ముందుగా తెల్పినట్లుగా జమాఅత్ సభ్యులతో నేను సంప్రదింపులు కొనసాగించడం కూడ అనివార్యమే. ప్రస్తుత పరిస్థితులలో ఈ సంప్రదింపులకు ఇంకా ప్రాధాన్యత పెరుగుతుంది. కావున సలహాదారులతో, సంబంధిత అధికారులతో చర్చించిన తరువాత ఇన్షా అల్లాహ్ ఒక నిర్ణయానికి రావడం జరుగుతుంది.

జమాఅత్ సభ్యులకు కూడ నేను తెల్పునదేమనగా, ఈ వ్యాధి వలన మస్జిద్‌లకు రాకూడదని ప్రభుత్వాలు నిబంధనలు విధించినందున, ఒక విధముగా చూసినచో ఇది నిబంధన కాదు. ఎందుకనగా ఇక్కడ ఇంగ్లాండ్‌లో ఒక్కొక్కరు మస్జిద్ వచ్చి నమాజ్ చదువుకోవచ్చును. లేదా ఒక కుటుంబానికి చెందిన వారైన మస్జిద్‌కు వచ్చి నమాజ్ సల్పవచ్చును. కాని ప్రభుత్వ సూచనల

మేరకు దూరంను పాటించవలెను. పరస్పరం దగ్గరగా ఉండకూడదు. అంతేకాని అందరు ఒకేసారి మస్జిద్‌కు వచ్చి సామూహికముగా నమాజ్ సలుపుటకు మాత్రం అనుమతి లేదు. కావున ఇలాంటి పరిస్థితులలో జమాఅత్ సభ్యులు తమ తమ గృహాలలోనే సామూహికముగా నమాజ్‌లు సల్పుటకు తగిన ఏర్పాట్లు చేసుకోవలెను. జుమా నమాజ్‌ను కూడ కుటుంబ సభ్యులు కలసి చదువు కోవచ్చును. మల్ఫూజాత్ లేదా జమాఅత్ పుస్తకాలు లేక హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రచనలు లేదా అల్ ఫజల్ మరియు అల్ హకమ్‌లలో నుండి గాని మరేదేని సంచికలలో నుండి గాని కొన్ని ఉపదేశములను చదివి వినిపించి జుమా నమాజ్ చేసుకోవచ్చును. కుటుంబ సభ్యులలో యుక్త వయస్సుకు వచ్చిన బాలుడు గాని, పురుషులు గాని జుమా నమాజ్‌లు చదువించ వచ్చును. అదే విధముగా ఇతర నమాజ్‌లు కూడ చదువించ వచ్చును. మొత్తానికి చాలా కాలం వరకు జుమా నమాజ్‌లను వదిలి వేయ కూడదు.

ఇళ్ళలో ఖుత్బా ఇవ్వడం కొరకు, జుమా నమాజ్ చదువించడం కొరకు ప్రజలు ఏర్పాట్లు చేసుకుంటారు. ఈ క్రమంలో వారు పుస్తకాలను అధ్యాయనం చేస్తూంటారు. ఫలితముగా వారి విజ్ఞానం పెరుగుతుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంట్లో ఉన్నందున ధార్మిక మరియు ఆధ్యాత్మిక ప్రగతిని పెంపొంది ంచుకొను అవకాశం కూడ వారికి లభించును. ధార్మిక పరిజ్ఞానమును కూడ పెరుగును. ప్రస్తుతం ఇంట్లో ఉండి ఎలా జీవనం కొనసాగిస్తున్నారని అల్ హకమ్ నిర్వహించిన సర్వేలో అధికులు "మేము ఖుర్ఆన్, అహాదీస్, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పుస్తకాలను, జమాఅత్ లిటరేచర్స్‌ను చదువుతూ మా ధార్మిక పరిజ్ఞానాన్ని పెంచుకుంటున్నాము" అని సమాధాన మిచ్చారు. ప్రాపంచిక పరంగా కూడ కొన్ని చానల్స్‌లో వివిధ కార్యక్రమాల పేరుతో వివిధ విభాగాలకు చెందిన వారిని ఈ నిర్బంద సమయంలో మీ జీవనం ఏ విధముగా కొనసాగుతుందని ప్రశ్నించగా, అందుకు వారు చాలా కాలం తరువాత మేము మా కుటుంబ సభ్యులతో కలసి జీవనం సాగిస్తున్నాము. మా కుటుంబ మరియు మా వ్యక్తి గత స్థితులను మెరుగు పరుచుకొనుటకు అవకాశం లభిస్తుంది. మొత్తానికి మా కుటుంబ జీవితం మళ్ళీ మాకు తిరిగి లభించిందని వారు తమ తమ అభిప్రాయాలను తెల్పుచున్నారు. కావున మనం కూడ మన కుటుంబ పరిస్థితులను, మన వ్యక్తిత్వంను మెరుగు పర్చుకుంటూ, పిల్లలకు మంచి బుద్దులు నేర్పిస్తూ జీవనంను కొనసాగించుటకు ప్రయత్నించాలి. ఎం.టి.ఏ లో కూడ మంచి మంచి కార్యక్రమాలు ప్రసారం చేయబడుతాయి. ఆయా కార్యక్రమాలను కుటుంబ సభ్యులందరు కలసి తిలకించుటకు కూడ కొంత సమయాన్ని కేటాయించాలి.

అదే విధముగా నేను ముందుగా తెల్పినట్లు ప్రభుత్వాలు ప్రజా శ్రేయస్సు, ప్రజల ఆరోగ్యం కొరకు నిర్ధేశించిన సూచనలను, విధానాలను తప్పకుండా పాటించుటకు ప్రయత్నించాలి. నేను గత జుమా ప్రసంగంలో తెల్పినట్లుగా అన్నింటిని మించి ఎక్కువగా దుఆలు చేయవలెను. దుఆల ద్వారనే మనం అల్లాహ్ తాలా అనుగ్రహాన్ని పొందగలము. మన శారీరక, మానసిక స్థితులను మెరుగు పర్చుకోగలము. ఈ అంశంను గూర్చియే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు పదే పదే హితోపదేశం చేశారు. పైగా ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు అల్లాహ్ తాలాతో తమ పాపములను క్షమించమని వేడుకోవాలని, తమ మనస్సును నిష్కల్మశముగా మార్చుకోవాలని, సత్కార్యములను కొనసాగించాలని ఉపదేశించారు. అల్లాహ్ తాలా దుఆ అనే ఒక గొప్ప ఆయుధమును మనకు అనుగ్రహించాడు. ఆ ఆయుధం ద్వారనే మనము అల్లాహ్ తాలా శరణమును పొందుటకు ఎక్కువగా ప్రయత్నించాలి. ఈ విషయం వైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలి.

ఇక జుమా నమాజ్‌ను వదిలివేయు విషయంనకు వచ్చినచో కొన్ని క్లిష్ట పరిస్థితులలో సామూహికముగా నమాజ్‌లను సలుపడం, జుమా నమాజ్‌లను చదవడం వదిలివేయ వచ్చునని కొన్ని హదీస్‌ల ద్వారా మనకు స్పష్టముగా తెలుస్తుంది. ఉదా॥ బుఖారికి చెందిన ఒక హదీస్‌లో ఇలా గలదు. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఈ విధముగా ఉల్లేఖించారు. వర్షం కురుస్తున్న సమయంలో నేను మా అజాన్ ఇచ్చు వ్యక్తితో నీవు అష్ అద్ అన్ లా ఇలాహా ఇల్లల్లాహ్ మరియు అష్ అద్ అన్న ముహమ్మదు ర్రసూలుల్లాహ్ అని అజాన్ ఇచ్చిన తరువాత హయ్యా అలస్వలాత్ అని పలుకుటకు బదులుగా సల్లూ ఫి బుయూతికుం అనగా మీరు మీ ఇంట్లోనే నమాజ్‌లు చదువుకోండి అని పలుకుము అని ఆదేశించాను. ఫలితముగా ప్రజలకు ఈ పదాలు కొత్తవిగా అనిపించాయి. అందుకే వారు ఆశ్చర్యమునకు గురైయ్యారు. అప్పుడు హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి మరల ఇలా తెల్పిరి: ఈ విధమైన పదాలను వారు కూడ అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు పలుకమని తమ కాలంలో ఆదేశించారు. పైగా వారు నా కన్న గొప్పవారు. జుమా నమాజ్ చదవడం తప్పని సరియే, కాని మీమ్ములను ఈ బురదలో, జారుడు మట్టిలో పిలిపించి మీకు ఇబ్బంది కల్గించడం నాకు అంతకన్న ఇష్టం లేదు. (సహి బుఖారి కితాబుల్ జుమఅ, బాబ్ అర్రుక్సతు లిమన్ లం యహజురుల్ జుముఅతి ఫిల్ మత్‌రి, హదీస్ 901).

ఇలాంటి కథనమే ముస్లింలో కూడ కొన్ని పదాల మార్పులతో ఈ విధముగా పొందు పర్చబడింది. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు. వారు వర్షం కురుస్తున్న సమయంలో అజాన్ ఇచ్చువ్యక్తితో ఇలా అన్నారు. నీవు అష్ అద్ అన్ లా ఇలాహా ఇల్లల్లాహ్, అష్ అద్ అన్న ముహమ్మదు ర్రసూలుల్లాహ్ అని అజాన్ ఇచ్చిన తరువాత హయ్యా అలస్వలాత్ అని పలుకుటకు బదులుగా సల్లూ ఫి బుయూతికుం అనగా మీరు మీ ఇంట్లోనే నమాజ్‌లు చదువుకోండి అని పలుకుము. కథకుడు మరల ఇట్లనెను. ప్రజలకు ఈ పదాలు క్రొత్తవిగా అనిపించాయి. అందుకు హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి వారితో మీరు ఈ పదాలను విని ఆశ్చర్యపోతున్నారు. ఈ విధముగా వారు కూడ ఆచరించారు, వారు నాకన్న ఉత్తములు. జుమా నమాజ్ చదవడం తప్పనిసరియే అయినను, మిమ్ములను బురదలో, జారుడు మట్టిలో పిలిపించి ఇబ్బందికి గురి చేయడం నాకు ఇష్టం లేదు. (సహి ముస్లిం కితాబు స్సలాత్, బాబ్ అస్సలాతు ఫి ర్రిహాలి, ఫిల్ మతరి హదీస్ 699)

అల్లామా ఇమాం నూవి రహ్మ గారు ఈ హదీస్‌ను విశ్లేషిస్తూ ఈ విధముగా తెలిపారు: ఈ హదీస్‌లో వర్షం వంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడు జుమా నమాజ్‌ను చదవకపోవడం సబబే అని నిరూపిత మవుతున్నది. మా అభిమతం కూడ ఇదే. వారి అభిమతం కూడ పైన పేర్కొన్నదేనని వారు వ్రాసారు. ఇతర ధర్మశ్రాస్త విశ్లేషకుల అభిప్రాయంను చూసినచో ఇమాం మాలిక్ గారి అభిమతం ఇందుకు భిన్నముగా గలదు. అల్లాహ్‌యే సర్వజ్ఞుడు. అతడే పుణ్యమును ప్రసాధించువాడు. (అల్ మిన్‌హాజ్ షరహ్‌సహి ముస్లిం సంపుటి 5, పుట 208, కితాబు స్సలాతు, బాబ్ అస్సలాతు ఫి ర్రిహాలి వల్ మతర్ హదీస్ 699, ప్రచురణ అల్ మిసరియతు బిల్ అజ్‌హర్ హిజ్రి 1347).

అదే విధముగా ఇతర ధర్మశాస్త్ర పండితులు సామూహిక నమాజ్‌ను, జుమా నమాజ్‌ను వదిలి వేయుటకు గల కారణాలలో మస్జిద్‌కు రావడం వలన ఇతరులకు అంటుకునే వ్యాధులను కూడ పేర్కొన్నారు. అందుకు





నిదర్శనముగా “అల్లాహ్‌తాలా మీ కొరకు ధర్మంలో ఎలాంటి ఇబ్బందిని కల్గించలేదు” అనే దైవాదేశంను పేర్కొనడం జరిగింది. ఈ కారణం చేతనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనారోగ్యమునకు గురైనప్పుడు మస్జిద్‌కు వెళ్ళకుండా అబూబకర్ రజి ను నమాజ్ చదువించమని చెప్పండని ఆదేశించారు. ఇందుకు చెందిన హదీస్ సహి బుఖారిలో మరియు సహి ముస్లింలో గలదు. (సహి బుఖారి కితాబుల్ అజాన్, బాబ్ అహలుల్ ఇల్మ్ వల్ ఫజల్ అహఖ్ఖ్‌బిల్ ఇమామతు హదీస్ 680-681) (సహి ముస్లిం కితాబుస్సలాతు బాబ్ ఇస్తఖ్లాఫ్ అల్ ఇమామ్ ఇజా అరజ లి ఉజ్‌రి హదీస్ 419).

అదే విధముగా ఏదేని వ్యాధితో బాధ పడుచున్న వ్యక్తిని కూడ మినహాయింపులో చేర్చడం జరిగింది. ఇందుకు ఆధారముగా ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇబ్బంది అనే పదాన్ని విశ్లేషిస్తూ భయాన్ని మరియు వ్యాధిని పేర్కొన్నట్లుగా హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఉల్లేఖించిన హదీస్‌ను చూపడం జరుగుతుంది. ఈ హదీస్ సునన్ అబీ దావూద్‌లో గలదు. (సునన్ అబిదావూద్, కితాబుస్సలాత్, బాబ్ అత్తష్‌దీద్ ఫి తరకస్సలాతు హదీస్ 551).

మొత్తానికి ఈ వ్యాధి ఒకరి నుండి మరొకరికి వ్యాపించుననే భయం ఉన్నందున ఇందు కోసం ప్రభుత్వం కూడ కొన్ని నిబంధనలను, చట్టాలను రూపొందించింది. దేశ చట్టాలకు అనుగుణముగా నడుచుకోవడం కూడ మన బాధ్యత. ఇలాంటి పరిస్థితులలో మనం ఒకచోట ఏకమవడం, ఒకచోట ఏకమై సామూహికముగా నమాజ్‌ను సలుపడంగాని, జుమా నమాజ్ చదవడం గాని కష్టమగును. కాని నేను ముందుగా తెల్పినట్లుగా మీ మీ గృహాలలో సామూహికంగా నమాజ్‌లను సల్పడంను అలవర్చుకోండి. ఫలితముగా నమాజ్ సలుపడం తప్పనిసరి అనియే గాకుండా సామూహికముగా సలుపడం తప్పనిసరి అనే విషయం కూడ మీ పిల్లలకు అర్థమవుతుంది. ఇప్పటి పరిస్థితుల దృష్ట్యా మనం మస్జిద్‌కు వెళ్ళలేము. కాని ఈ బాధ్యతను మనం మన గృహాలలో తప్పక నెరవేర్చవలెను. ఈ కర్తవ్యాన్ని పూరించడం తప్పనిసరి. ఇటు వైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చవలెను. కొన్ని ప్రయాణాలలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారికి కూడ ఇలాంటి పరిస్థితులను ఎదురయ్యాయి. అప్పుడు వారు జుమా నమాజ్‌ను చదువలేదు. (అల్ ఫజల్ తేది 24 జనవరి, 1942, పుట 1, సంపుటి 20, సంచిక 21).

మొత్తానికి ఈ అంశంను గూర్చి అనేక హదీస్‌లు గలవు. కావున అంటువ్యాధులు వ్యాపిస్తున్న సమయంలో ఒకచోట ఏకం కావడం, జబ్బు బారిన పడినప్పుడు ఒకరు మరొకరితో కలుసుకోవడం మంచిది కాదని, అందుకు స్వయంగా దూరాన్ని పాటిస్తూ, ఇతరులను దూరంగా ఉంచాలనే విషయాలను ఆయా హదీస్‌ల ద్వారా మనం చాలా స్పష్టముగా అర్థం చేసుకోవచ్చును. మొత్తానికి నేను ముందుగా తెల్పినట్లుగా మనం శాశ్వితముగా జుమా నమాజ్‌లను చదవడం వదిలి పెట్టకూడదు. కావున అందుకు బదులుగా ఇంట్లోనే జుమా నమాజ్ సల్పుటకు తగు ఏర్పాట్లు చేసుకోవలెను. నేను కూడ అందుకు బదులుగా ఏదైన మార్గాన్ని ఎంచుకొనుటకు ప్రయత్నిస్తాను.

మరొక ముఖ్యమైన విషయమేమనగా అల్లాహ్ తాలా తన అనుగ్రహాన్ని కురిపించాలని దుఆలు చేయండి. నేను ముందుగా తెల్పినట్లుగా అల్లాహ్ తాలా ఈ వ్యాధి నుండి ప్రపంచాన్ని త్వరగా కాపాడుగాకా!, ప్రపంచీకులందరు మానవత్వ విలువలను పాటించునట్లు చేయుగాకా!, అందరిని తమ సృష్టికర్తను గుర్తించునట్లు చేయుగాకా!, అల్లాహ్ తాలా మనందరికి ఇందుకు అవకాశంను కల్పించుగాకా!.

**అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్‌కాతహు.**




**శుభప్రదమైన 30 రోజుల చాలెంజ్!**

రమజానుల్ ముబారక్ అనగా ఆధ్యాత్మిక వసంత ఋతువు.

నిష్టాపరుడిగా మారుటకు అమోఘమైన చిట్కా.

దేవుని సామీప్యతను పొందుటకు మరియు అతనితో అనుబంధమును పటిష్టము చేసుకొనుటకు సువర్ణ అవకాశం.

ఫిదియా మరియు ఫిత్రాన, జకాత్‌ల వైపు ప్రత్యేక శ్రద్ధ.

ఉపవాస ఉద్దేశాలు:

1) మనస్సును పవిత్రముగా చేసుకోవడం లేదా మనస్సును చక్క దిద్దుకోవడం.

2) ఆరోగ్య పరిరక్షణ.

3) సహనం, ధీరత్వ శక్తులను పెంపొంది ంచుకోవడం.

4) పేదల బాధలను అర్థం చేసుకొనుట.

5 ) సంపన్నులు మరియు క్రింది తరగతుల మధ్య సమన్వయ బోధనలు.

6) ప్రకాశించు హృదయం. (దివ్యదృష్టి శక్తిని పెంపొందించు కోవడం)

1- ఈ రమజాన్ మాసంలో పవిత్ర ఖుర్‌ఆన్ పఠనమును ఒక్కసారి అయినా పూర్తి చేయాలి.

2- ఖుర్‌ఆన్ చదవడం రాని వారు ఈ మాసంలో యస్సర్నల్ ఖుర్‌ఆన్‌ను పూర్తి చేయుటకైన ప్రయత్నించాలి.

3- అరబి భాషలో ఖుర్‌ఆన్ చదవడం రాని వారు తెలుగు భాషలోని అనువాదంను ఒకసారి పూర్తిగా చదవాలి.

4- ప్రతి రోజు అధికముగా దురూద్ షరీప్‌ను పఠించాలి.

5- ప్రతి రోజు కొన్ని నిమిషాలు ఏకాంతంలో కూర్చొని శక్తి వంతమైన సృష్టిని పరిశీలిస్తూ, దేవుని లక్షణాలను గుర్తుచేసుకుంటూ ఆయా లక్షణాలకు అనుగుణముగా దుఆలు చేసుకోవాలి.

6- తహజ్జుద్ మరియు ఇతర నవాఫిల్ నమాజ్‌లను క్రమం తప్పకుండా సల్పుటకు ప్రయత్నించవలెను.

7- ఈ రమజాన్ మాసంలో ఏదేని ఒక సత్కార్యమును అలవర్చు కోవలెను. అదే విధముగా మన ఆధ్యాత్మిక ఎదుగుదలకు అడ్డుపడు తున్న ఒక చెడును వదిలివేయుటకు ప్రయత్నిం చవలెను.

8- అన్ని రకాల వృదా పనుల నుండి దూరముండవలెను.

9- ఈ రమజాన్ మాసంలో దైవ మార్గంలో ఖర్చు చేయండి. ప్రత్యేకించి తమ బంధువులకు, పొరుగువారికి, పేదలకు ప్రాధాన్యత నివ్వండి.

**దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు:**

సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: అన్నపానియాల సేవన నుండి దూర ముండడమే ఉపవాసం అనబడదు. అందుకు అన్ని రకాల అనవసర విషయాలను మాట్లాడడం, అశ్లీలతను చర్చిచడం వంటి వాటిని వదిలి వేయడం అనే అర్థం కూడ ఉపవాసంలో గలదు. కావున ఓ ఉపవాస దీక్షులారా! ఒకవేళ ఎవరైనా మిమ్ములను దూషించినను, రెచ్చగొట్టినను, అతనితో నేను ఉపవాస దీక్షను పాటిస్తున్నానని తెల్పుము. ఎవరైతే ఉపవాస దీక్షలో ఉండి కూడ దూషించడం, ద్వేషించడం చేయుదురో వారి ఉపవాసం కేవలం ఆకలి దప్పికలతో ఉండడమే అనబడుతుంది. ఫలితముగా వారికి ఎలాంటి ప్రయోజనము చేకూరదు.

రమజాన్ మాసపు మొదటి 10 రోజులు కరుణా ప్రపూర్ణతతో కూడినవి.

రెండవ 10 రోజులు క్షమాభిక్షను యాచించునవి.

మూడవ 10 రోజులు నరకం నుండి మోక్షమును చేకూర్చునవి.

చివరి 10 రోజులలో ఈ దుఆను అధికముగా చదువవలెను.

**అల్లాహుమ్మ ఇన్నక అఫువ్వున్, తుహిబ్బుల్ అఫ్వ్వ, ఫ'అఫు అన్నీ.**

(నూరుల్ ఇస్లాం శాఖ)



**వాఖ్ఫీనే నౌ బాలల తరగతులు: (2వ భాగము)**

మరొక బాలుడు ఈ విధముగా ప్రశ్నించెను. మూడవ ప్రపంచ యుద్ధాన్ని ఎదుర్కొవడం కోసం హుజూర్ అన్వర్ ఎలాంటి జాగ్రతలు పాటిస్తున్నారు?. మేము ఎలాంటి ముందు జాగ్రతలను పాటించాలి?.

అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానమునిచ్చారు. “ మీరు నా జుమా ప్రసంగాలను వింటున్నారా?. నేను అనేక దేశాల గొప్ప గొప్ప నాయకులను ఉద్దేశించి ఇచ్చిన ప్రసంగాలు గలవు. వాటిలో నేను వారితో మనం ఎంతో వేగంగా మూడవ ప్రపంచ యుద్ధం వైపు పరుగెత్తుచున్నాము అని తెలిపాను. నేడు ప్రపంచీకులు మరియు ఇతర వర్గాలకు చెందిన వారు కూడ ఈ విషయాన్ని గూర్చి హెచ్చరిస్తున్నారు. ఇక ముందు జాగ్రత్తల విషయానికి వచ్చినచో ఈ విషయాన్ని గూర్చి నేను కొన్ని రోజుల క్రితమే వివరించాను. ఒకవేళ మూడవ ప్రపంచ యుద్ధము జరిగినచో పరమాణు యుద్ధం జరుగుతుంది. అందుకోసం సాధ్యమైనంత మేరకు అందుబాటులో ఉన్నటు వంటి వైద్యసేవలను ఉపయో గించుకోవాలి. హోమియోపతి మందులను కూడ సూచించడం జరిగింది. వాటిని ఉపయోగిస్తుండాలి. మరొక విషయమేమనగా కొన్ని రోజుల వరకు , రెండు మూడు నెలల వరకు సరిపడ నిత్యవసర సరుకులను ఇంట్లో జాగ్రత పర్చుకోవాలి. ఈ విషయంపై జమాఅత్‌లకు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, వంట సరుకులు సమకూర్చుకోవాలని సర్కులర్స్‌ను పంపించడం జరిగింది. గత 5, 6 సంవత్సరాలుగా నేను ఈ విషయమును గూర్చి హెచ్చరిస్తూ వస్తున్నాను. వివిధ సందర్భాలలో వీటి ఆవశ్యకత కూడ ఏర్పడవచ్చును. ప్రకృతి సిద్ధమైన తూఫాన్‌లు, సుడిగాలులు వంటివి కూడ రావచ్చును. ఈ విషయాలన్నింటిని దృష్టియందుంచుకోవాలి.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెల్పినారు: ముందు జాగ్రత చర్యలుగా మనం ఇవే చేయగలము. ఇక మిగిలిన విషయానికి వచ్చినచో అల్లాహ్‌యే కాపాడాలని దుఆలు చేయవలెను. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పినారు: యుద్ధాలు కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి సత్యనిదర్శమునకు భవిష్యవాణి ప్రకారమే జరిగినాయి. గతంలో రెండు ప్రపంచ యుద్ధాలు జరిగాయి. మీరు పుణ్యాత్ములుగా మారండి. మీరు సత్కార్యములు చేసినప్పుడే ఇలాంటి దహనాల నుండి కాపాడబడుదురు. అల్లాహ్ తాలాతో అనుబంధమును పెంచుకొనుము. ఫలితముగా అల్లాహ్ తాలా మిమ్ము కాపాడును. లేదా ఒకవేళ ఏదైన జరిగినచో చివరికి పరలోకం లోనైన అల్లాహ్ తాలా మీ పట్ల మంచిగా వ్యవహరించు స్థాయి వరకు రక్షించును. యుద్ధాలు జరిగినప్పుడు వాటి దుష్ప్రభావాలు తప్పకుండా బహిర్గతమవుతాయి. కావున వాటి నుండి కాపాడబడుటకు మనము సాధ్యమైనంత వరకు ముందు జాగ్రత్తలను పాటించాలి. రేడియేషన్ నుండి కాపాడబడుటకు మందులు గలవు. ఆకలితో అలమటించ కుండ ఉండుటకు కొంత మేరకు నిత్యవసర వస్తువులను బధ్రపర్చుకోవాలి. ఆపై అల్లాహ్‌ను ప్రేమించాలి. అన్నింటికన్న ముందు జాగ్రతచర్య ఇదియే.

తరువాత మరొక యువకుడు ఈ విధముగా ప్రశ్నించెను. అభివృద్ధి చెందినటు వంటి మన ముస్లిం దేశాలలో ప్రత్యేకముగా పేలుడులు ఎక్కువగా జరుగుతాయి. వాటి పర్యావసానంగా కొంత మంది పిల్లలు అనాథలుగా మారుతుంటారు. యూరప్ దేశాలలో అలాంటి పిల్లల సంరక్షణ బాధ్యతలు స్వయముగా ప్రభుత్వాలే చేపడుతాయి. కాని ముస్లిం దేశాలలో అలా చేపటడ్డం లేదు. ఫలితముగా ఆ బాలలు చెడు సహవాసాలకు అలవాటు పడిపోతుంటారు. అలా వారు చెడు సహవాసాలకు అలవాటు పడినచో తప్పుడు పనులు కూడ చేస్తుంటారు. అలాంటి వారిని గూర్చి సాధారణముగా అల్లాహ్ వారిని శిక్షించును, వారిని నరకంలో పడవేయును అనే ఆలోచనలు వస్తుంటాయి. వాస్తవానికి అందులో పిల్లల తప్పిదమేమి లేదు. వారి నుండి వారి తల్లిదండ్రులను దూరం చేసినప్పుడు ఆ సమయంలో వారు నిరపరాదులే అవుతారు కదా?.

అందుకు సమాధానముగా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ ఇలా తెల్పినారు: “ అందుకే అల్లాహ్ తాలా అనాథల మంచి చెడులను చూడమని పవిత్ర ఖుర్ఆన్‌లో ఆదేశించాడు. పైగా అనాథ పిల్లలను తప్పుడు మార్గంలో నడిపించువారు కూడ పాపాత్ములు అనబడుదురు. అందుకు వారికి శిక్ష కూడ లభిస్తుంది. మిగిలిన విషయానికి వచ్చినచో అల్లాహ్ తాలా కరుణా చాలా విస్తృతమైనది. ఒకవేళ పరిస్థితుల కారణంగా ఏ బాలుడి తప్పిదము లేకున్నచో అతనితో అల్లాహ్ తాలా ఏ విధముగా వ్యవహరించుననే విషయం మనకు ఎలా తెలుస్తుంది?. నేను ఇప్పుడే ఉదాహరణను కూడ ఇచ్చాను. బాహ్యాముగా మంచి పనులు చేయువారు స్వర్గానికి వెళ్ళుతారు, చెడు పనులు చేయు వారు నరకానికి వెళ్ళుతారు వంటి తీర్మాణాలు అల్లాహ్ తాలా చేయును. అల్లాహ్ కరుణా చాలా విస్తృతమైనది.

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా తెల్పినారు: ఎంత మంది చెడు సహవాసాలు చేస్తున్నారు?. ఆ పరిసర ప్రాంతాలలో పెరిగి పెద్దవారైన వారిలో కొంత మంది మంచి వారిగా తయారవుతుంటారు. మరి కొంత మంది చెడ్డవారిగా తయార వుతుంటారు. యూరప్ వాతవరణంలో పెరిగే వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది. ఇక్కడ అనాథాశ్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి, అనాథ పిల్లల విద్యాభ్యాసం కోసం వసతులు గలవు. అనాథలను మంచిగా చూసుకోవడం జరుగుతుంది. అంత మాత్రమున అక్కడ పెరిగిన వారిలో వంద శాతం మంచి పనులు చేసేవారు ఎందరు ఉంటారు. ఒకవేళ సత్కార్యముల ప్రామాణికమును అల్లాహ్ తాలా ఆదేశాలను అనుసరిస్తూ చూసినచో అందరు పుణ్యాత్ములే అని ఎక్కడ వ్రాసియున్నది?. కేవలం ధనము ఉన్నంత మాత్రమున పుణ్యులు కాలేరు కదా? రొట్టెలు దొరకడం పుణ్య కాదు కదా?. సత్కరించడం, శిక్షించడం అల్లాహ్ తాలా పని. ఆ విషయం గురించి మనకు తెలియదు. మనం తీర్మాణం చేయలేము. ఒకవేళ వారి ప్రమేయం లేకుండానే వారి చుట్టు ప్రక్కల వారు వారిని చెడగొట్టినచో అల్లాహ్ తాలా దయామయుడూ, వారిని పరలోకములో క్షమించవచ్చును. వారిని ఏ విధముగా క్షమించును? అనే విషయాన్ని మాత్రం అల్లాహ్ తాలాకే తెలుసును.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రి హిల్ అజీజ్ గారు మరల ఇలా తెల్పినారు: మీరు యూరప్‌లో ఉన్నటు వంటి అనాథ

ప్రొ।। ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యానీ, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

**ఇమామ్ వాఖ్యములు**

మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు.” (ఖుత్బా జుమా 1 జనవరి 2016)

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

శరణాలయాలను గూర్చి ఉదాహరణ ఇస్తున్నారు. అక్కడ ఉన్నవారందరు మంచివారే అవుతారని ఖచ్చితముగా ఎలా చెప్పగలరు?. వారిలో కూడ దొంగలు, బంధిపోట్లుగా మారవచ్చును కాదా!. ఒకవేళ ఇక్కడ అలాంటి వారు లేనిచో మరి ప్రభుత్వాలు ఇలాంటి చట్టాలను ఎందుకు రూపొందించారు. ఇక్కడ చట్టాలు రూపొందించారంటే ఇక్కడ కూడ చెడ్డవారు ఉన్నారని అర్థం. మరో విషయమేమనగా ప్రభుత్వాధికారుల దృష్టిలో ఉన్నటువంటి చెడుల ప్రామాణికము, అల్లాహ్ తాలా దృష్టిలో ఉన్నటువంటి చెడుల ప్రామాణికముల మధ్య తేడా ఉంటుంది. మీరు అనాథలను సంరక్షించుకోండి, వారిని పెంచుకోండి అని నిశ్చయముగా అల్లాహ్ తాలా ఆదేశించాడు. యుద్ధాల వలన మరల ఇతర కారణాల వలన మృతి చెందిన వారి పిల్లలు అనాథలుగా మిగిలిపోతారు. ఆ కాలంలో యుద్ధాలు జరుగేవి. అందుకోసమే ఇస్లాం ధర్మము ఆ కాలంలో ఎక్కువ పెళ్ళిల్లు చేసుకొమ్మని అనుమతినిచ్చింది. ఫలితముగా అనాథ పిల్లల సంరక్షణ బాధ్యతలు చేపట్టవచ్చును. వివాహ ఒక ఉద్దేశం కూడ అనాథ బాలల సంరక్షణ. అంతేగాని పురుషుడు తన కోరికలను తీర్చుకోవడం కోసం వివాహం చేసుకునేవారు కాదు. కోరికలు తీర్చుకోవడం కోసమే వివాహాలు చేసుకొమ్మని ఇస్లాం ఎక్కడ బోధించలేదు. ఇస్లాం కొన్ని నిబంధనలను నిర్ణయించింది. కొన్ని విధానాలను రూపొందించింది. ఆ నిబంధనలను దృష్టియందుంచుకొనియే వివాహానికి అనుమతినిచ్చింది. ప్రతి ఒక్కరికి నాలుగు నాలుగు వివాహాలు చేసుకోవడానికి అనుమతి లేదు. నేను ముసల్మానుడిని నాలుగు వివాహాలు చేసుకుంటాను అని, పైగా ఈ దేశ చట్టాలు ఈ విషయంలో చాలా చెడుగా ఉన్నాయని, నాలుగు వివాహాలు చేసుకొనుటకు నాకు అనుమతి నివ్వడం లేదని వాదించకూడదు. నాలుగు వివాహాలు చేసుకోవడానికి కారణాలు ఉండాలి. ఆపై వివాహ నిబంధనలు పూర్తికావాలి.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బిన్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెల్పినారు: అనాథల సంరక్షణ బాధ్యతలను చేపట్టండని, వారిని మంచి చెడులను పట్టించుకోని వారిని నరకంలో పడవేయుదునని అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో పదే పదే హెచ్చరించడం జరిగింది. అంతేగాని అనాథలను నరకంలో పడేస్తానని అల్లాహ్ తాలా ఎక్కడ కూడ తెలుపలేదు. అనాథలు చెడిపోవడానికి కారకులైన వారు నరకంలో వేయబడుదురు. అల్లాహ్ తాలా కరుణా తత్వం చాలా విశాలమైనది. అన్యారాధన చేయువారిని మాత్రమే క్షమించనని అల్లాహ్ తాలా తెల్పినాడు. మరోవైపు అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు: ఒక సమయంలో నరకం పూర్తిగా ఖాళి చేయబడును. అందుకే స్వర్గపు ఆనందాన్ని అందరు అస్వాదిస్తారు. కాని కొద్ది మోతాదులో మానవుడు తాను చేసిన తప్పులకు శిక్షను అనుభవించును. ఇక ప్రభుత్వాల బాధ్యత. వారి పరిసర ప్రాంతంలో ఉండే వారి బాధ్యత. అనాథలను సంరక్షించ వలసిన బాధ్యత చుట్టు ప్రక్కల వారిది. ఒకవేళ వారిని పట్టించుకోనిచో మా మంచి చెడులను పట్టించుకున్నవారే లేరు అని తెల్పుటకు వారి వద్ద ఒక కారణం ఉండును. బహుశా అల్లాహ్ తాలా వారి చెప్పిన కారణాన్ని స్వీకరించవచ్చును. కాని ఎవరైతే పట్టించుకోలేదో వారు చేప్పే ఏ కారణాన్ని కూడ అల్లాహ్ తాలా స్వీకరించకపోవచ్చును. అలాంటి వారు, వారి తప్పులకు తప్పకుండా శిక్షను అనుభవించెదరు. అల్లాహ్ తాలా ఆదేశాన్ని పరిశీలించినచో బాహ్యముగా ఈ విషయమే అర్థమవుతుంది. ఇకపోతే మనం ఎవరిని గూర్చి ఖచ్చితముగా ఎలాంటి నిర్ణయాన్ని చెప్పలేము. అందుకే పవిత్ర ఖుర్ఆన్‌ను పదే పదే చదువ వలెను. అనాథల మంచి చెడులను చూడాలని పవిత్ర ఖుర్ఆన్ పదే పదే హితోపదేశం చేస్తుంది.

మరొక యువకుడు ఈ విధముగా ప్రశ్నించెను. పర్యావరణ పరిరక్షణ విషయంలో అహ్మదియ్యా జమాఅత్ ఎలాంటి పాత్రను పోషిస్తుంది?. అందుకు సమాధానముగా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బిన్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా తెల్పినారు: ఖుద్దాముల్ అహ్మదియ్యా వారు ఒక్క మొక్కను నాటి, లేదా లజ్నా ఇమా అల్లాహ్ వారు నాలుగు మొక్కలను నాటి, లేదా అన్సారుల్లాహ్ వారు మేము వాతవరణాన్ని పరిరక్షిస్తున్నామని భావిస్తుంటారు. ఇక్కడ ఉత్పన్నమగు ప్రశ్నేమిటంటే వేగంగా పెరుగుతున్న జనాభాకు అంతే స్థాయిలో భూమి కూడ కావాలి. వారికి భూమి కావలసి వచ్చినప్పుడు అడువులు, వృక్షాలు మొ॥ తగ్గిపోవడం సహజం. అడువుల శాతం తక్కువగా ఉన్నది. అందుకోసమే మొక్కలను నాటుటకు ఎక్కువగా ప్రయత్నించవలెను. అందుకే ఈ దేశాలలో సుమారు 30 నుండి 40 శాతం వరకు అడువులు ఉండాలని చెదుతుంటారు. కాని పాకిస్తాన్ లాంటి దేశంలో దొంగలు ఎక్కువగా ఉన్నందున, వారు అడువులను నరికి అమ్ముకొంటున్నారు గాని మొక్కలను నాటడం లేదు కావున ఆ దేశంలో దుష్ప్రభావాలు వెలువడుతాయి. అందుకే మనకు అందుబాటులో ఉన్నటువంటి సౌకర్యాల మేరకు మొక్కలను నాటండి, పచ్చదనాన్ని పెంచండి అని ఎక్కువ మంది ప్రజలకు సూచనలు చేయాలి.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బిన్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెల్పినారు: ఇక మిగిలిన విషయానికి వచ్చినచో అభివృద్ధి చెందుతున్న కొద్ది ఇక్కడి రావలసి వచ్చినను ప్రజలు కార్లలో కూర్చొని వస్తుంటారు. కావున ముందుగా కార్బన్‌డైయాక్సైడ్‌ను తగ్గించే ప్రయత్నం చేయాలి. డచ్ ప్రజలు సైకిల్ తొక్కుతుంటారు. మీరు కూడ సైకిల్ తొక్కుటకు ఎక్కువగా ప్రయత్నించగలరు. మీరు కూడ ఎక్కడికైన ప్రక్కన వీధికి వెళ్ళవలసి వచ్చినను కార్లలో వెళ్ళుతుంటారు. పాకిస్తాన్ నుండి వచ్చేవారు ఎక్కువగా ఈ విధముగానే చేస్తుంటారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బిన్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెల్పినారు: మనం ఈ పనులే చేయగలం. మొదటిది ఎక్కువగా మొక్కలు నాటాలి. అభివృద్ధి భిన్నముగా మన వద్ద పరిశ్రమలు లేవు. అందుకే ఇంతకు మించి మనం ఎలాంటి పాత్రను పోషించగలము.......... ఈ స్థాయి మేరకు జమాఅత్ ముఖ్య పాత్రను పోషిస్తుంది.

మరొక యువకుడు ఈ విధముగా ప్రశ్నించెను. వైఫల్యానికి సరైన అర్థమేమిటి?. లేదా ఈ ప్రపంచములో ఏ వ్యక్తిని వైఫల్యుడని అంటారు?. లేదా ఎవరు తమను తాము వైఫల్యుడని భావించుకొనును?.

ఇందుకు సమాధానమిస్తూ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్

| ఇమామ్ వాఖ్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసాదించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ క్రింది పద్యపంక్తిని చదివి వినిపించారు.

నిరాశ, నిస్పృహలకు గురయ్యేవారు మరెవరో కాదు,

దైవ ఖడ్గపు పిడిని పట్టుకొను సామర్థ లేనివారే.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఈ విధముగా తెల్పినారు: అల్లాహ్ తాలాతో దుఆలు చేయండి. వైఫల్యత అంటే ఏదో కాదు. నిరాశ చెందడమే వైఫల్యము. మానవుడు తన శక్తి మేరకు పూర్తిగా ప్రయత్నించవలెను. ఆపై సాధ్యమైనంత మేరకు దుఆలు చేయవలెను. ఆ తరువాత ఫలితాలను అల్లాహ్‌కు వదిలివేయవలెను. అల్లాహ్ తాలా అభీష్టము మేరకే జరుగునని భావించాలి. అప్పుడే నిరాశకు గురికారు. నిరాశయే పెద్ద అపజయము. మనకు ఏది మంచిది అనే విషయం అల్లాహ్ తాలాకే బాగుగా తెలియును. వైఫల్యానికి సరైన అర్థం ఏముంటుంది?. మీరు కోరుకున్న ప్రతీది మీకు లభించాలని మీరు భావిస్తుంటారు. ఆపై మీరు అందుకు అన్ని విధాలుగా ప్రయత్నిస్తుంటారు. వాటి నిబంధనలను కూడ పూర్తి చేస్తుంటారు. అందుకు తగినంతగా శ్రమిస్తుంటారు. ఆ శ్రమతో పాటు దుఆలు కూడ చేస్తుంటారు. ఒక విశ్వాసి కూడ ఈ విధముగానే ఆలోచించాలి. కాని ఒక నాస్తికుడు కేవలం శ్రమిస్తుంటాడు. అంత మాత్రమునే అతనికి అతని ప్రతిఫలము లభిస్తుంది. కాని ఒక విశ్వాసి కేవలం శ్రమించినంత మాత్రమునే అతనికి ప్రతిఫలము లభించదు. అతని శ్రమలో దేవున్ని కూడ భాగస్వాముడిని చేయాలి. లేదా నేను దేవున్ని విశ్వసించను, నేను ఒక నాస్తికుడిని అని ప్రకటించుకోవాలి. కావున ఒక వ్యక్తి అహ్మదియ్యత్‌ను స్వీకరించిన తరువాత అల్లాహ్‌ను విశ్వసిస్తూ శ్రమించ వలసి ఉంటుంది. ఆ తరువాత దుఆలను కూడ చేయవలసి ఉంటుంది. దుఆలు చేసిన తరువాత, శ్రమించిన తరువాత కూడ ఫలితాలు అనుకూలముగా రానిచో అల్లాహ్ తాలాయే అది మన కొరకు మంచిది కాదనే ఆలోచనను మన హృదయంలో కల్గించును. లేదా ఏది జరిగిన నా మంచికే జరుగుతుందనే ఒక తృప్తిని కల్గజేస్తుంటాడు. ఇలా చూసినచో నిరాశయే కలుగదు. అందుకే వైఫల్యానికి సరైన అర్థం గణితపు ఫార్మల లాగా చెప్పలేము. మొత్తానికి నిరాశకు గురి కావద్దు. పూర్తి స్థాయిలో శ్రమించాలి. మీ శక్తి సామర్థ్యాలను, మీ తెలివి తేటలను, మీ సదుపాయాలను అన్నింటిని ఉపయోగించాలి. ఆ తరువాత దుఆలు చేయాలి. ఆ తరువాత అల్లాహ్ తాలాపై భారాన్ని వేయాలి.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారితో వఖ్ఫేనే నౌ బాలల తరుగతుల కార్యక్రమం రాత్రి 8 గంటలకు ముగిసింది. ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మఘ్‌రిబ్ మరియు ఇషా నమాజ్‌లను కలిపి చదువించారు. నమాజ్‌ల తరువాత హుజూర్ అన్వర్ గారు తమ నివాసానికి వెళ్ళారు.

**(అక్టోబర్ 1, 2019 మంగళవారము)**

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఉదయం 6 గంటలకు మస్జిద్ బైతున్నూర్‌కు వచ్చి ఫజర్ నమాజ్ చదువించారు. నమాజ్ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాసానికి వెళ్ళిపోయారు. ఉదయం వేళ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కార్యాలయానికి వెళ్ళి ఉత్తరాలు వాటి ప్రత్యుత్తరాలు మరియు నివేధికలు పరిశీలించి వాటికి చెందిన మార్గదర్శకాలు, సూచనలు ఇస్తూ హుజూర్ అన్వర్ గారు తమ కార్యాలయ బాధ్యతలు చేపట్టసాగారు.

**కుటుంబాల పరిచయాలు:**

కార్యక్రమము ప్రకారం ఉదయం 11 గంటలకు, హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు బైతున్నూర్ చేరుకొని వివిధ కుటుంబాలతో భేటి మరియు పరిచయాలకు అనుమతినిచ్చారు. కావున నేటి ఉదయపు వేళ 37 కుటుంబాలకు చెందిన 140 మంది సభ్యులకు తమ ప్రియతమ నాయకుని మర్యాధ పూర్వకముగా కలుసుకొను భాగ్యము లభించినది. ప్రతి కుటుంబీకులు కుటుంబ సమేతముగా హుజూర్ అన్వర్ గారితో కలసి ఫోటో దిగు భాగ్యమును పొందినారు. ఆ సందర్భములో హుజూర్ అన్వర్ గారు విద్యార్థిని విద్యార్థులకు పెన్నులను బహూకరించారు. పిన్న వయస్సు బాల బాలికలకు చాక్లెట్‌లు ఇచ్చారు. హుజూర్ గారిని కలుసు కొనుటకు వచ్చిన ఈ కుటుంబాలు హాలెండ్ జమాఅత్‌కు చెందిన వివిధ ప్రాంతాలకు చెందినవి.

నేడు హుజూర్ గారిని కలుసుకున్న కుటుంబాలలో అధికులు పాకిస్తాన్ నుండి హాలెండ్‌కు వలస వచ్చి నివాసం ఏర్పర్చుకున్నవారే. వీరు తమ జీవితంలో మొదటి సారి తమ ప్రియతమ నాయకుడిని కలుసుకొను భాగ్యమును పొందినారు. వారందరికి వారి జీవితంలో నేటి రోజు ఎంతో శుభప్రదమైనదని, తమ ప్రియతమైన నాయకుడిని అతి సమీపంలో నుండి చూచునట్టి భాగ్యము లభించదని వీరందరు ఎంతో సంతోషించారు. వారు తమ నాయకుని వద్ద గడిపిన ఆ కొన్ని క్షణాలు వారి జీవితం మొత్తానికి ప్రాణాధారముగా నిలిచాయి. వారిలో ప్రతి ఒక్కరు శుభములను తమతో పాటు తీసుకుంటూ బయటికి వచ్చారు. ప్రతి ఒక్కరు తమ ప్రియతమ నాయకుని ఆశీర్వాధములు పొందారు, మనస్సు తృప్తిని పొందారు, చూడాలనే ఆత్రుతతో కూడిన దాహాన్ని సేద తీర్చుకున్నారు. ఆ కొన్ని శుభప్రదమైన క్షణాలే వారి సేదను శాశ్వతముగా తీర్చాయి.

ఒక కుటుంబీకులు హుజూర్ అన్వర్ గారిని కలుసుకొని బయటికి వచ్చినప్పుడు వారి పిల్లల కన్నులలో కన్నీరు కారుచుండెను. ఆనందభాష్పాలు రాలుచుండెను. హుజూర్ అన్వర్ గారు ఇచ్చిన పెన్నులు చేతులో పట్టుకొని ఉన్నారు. ఆ కన్నీరు వారి కొరకు జీవితం. అవే జీవితపు పానియం. వాటి ద్వారానే వారి ఆధ్యాత్మికతతో పాటు, ప్రాపంచికత కూడ


**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము**

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ. لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ. ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ.

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేము అతనిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ స్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు "నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించినాను" అని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఆసక్తి గలవారు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారాసంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad, H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital, BARKATPURA, KACHIGUDA, 500 027.
Mobile:98663 58609,75693 58609, email: javidashu123@gmail.com

చక్కదిద్దును. ఆ కన్నీరు, ఆ శభప్రదమైన క్షణాలు వారి హృదయంలో పదిలపర్చుకొని తాము తమ జీవిత పరమార్థమును పొందామని, వారి సంతానం కూడ ఆ శుభముల నుండి ప్రయోజనం పొందినదని భావించారు.

ఈ కార్యక్రమము మధ్యాహ్నం రెండు గంటల వరకు కొనసాగింది. ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాసానికి వెళ్ళిపోయారు.

అల్‌మేరే నగరంలో "మస్జిద్ బైతుల్ ఆఫియత్ " ప్రారంభోత్సవం.

నేటి కార్యక్రమములో భాగముగా అల్ మేరా నగరంలో మస్జిద్ బైతుల్ ఆఫియత్ ప్రారంభోత్సవము ఉండెను. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు సాయంత్రం 4:30లకు తమ నివాసం నుండి బయటికి వచ్చారు. ఆ తరువాత నన్ స్పేయిట్ నుండి అల్ మేరే నగరానికి బయలు దేరినారు. నన్ స్పేయిట్ నుండి అల్ మేరే నగరానికి మధ్య దూరం 50 కిలో మీటర్లు.

అల్మేరే నగరం ఫ్లేవోలాండ్ రాష్ట్రంలో గలదు. ఈ నగరాన్ని 1971లో సముద్రపు ఒక అంచును మట్టితో నింపి జనావాసాలుగా ఏర్పాటు చేయడం జరిగింది. 49 సం॥ క్రితం ఇక్కడ కేవలం సముద్రమే ఉండెను. కాని నేడు అది ఒక అందమైన నగరముగా మార్చబడింది. ఈ నగరంలో సుమారుగా ఒక లక్ష 84వేల మందితో నిండి యున్నది. ఇక్కడి లేస్టడ్ ప్రాంతంలో 2007లో జమాఅత్ స్థాపించబడింది. నేడు జమాఅత్‌కు ఇక్కడ మస్జిద్ నిర్మించుకునే అదృష్టం లభించింది.

సుమారు 50 నిమిషాల ప్రయాణం తరువాత 5:20ని॥లకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మస్జిద్ బైతుల్ ఆఫియత్ చేరుకున్నారు. జమాఅత్ సభ్యులు స్త్రీలు, పురుషులు ఎంతో ఉత్సాహంతో తమ ప్రియతమ నాయకుడికి స్వాగతం పలికారు. బాలికలు హాలెండ్‌కు చెందిన జాతీయ జెండాను పట్టుకొని, స్వాగతపు పద్యాలు పాడుతూ తమ ప్రియతమ నాయకుడిని స్వాగతిస్తున్నారు. నలువైపుల ఒక ఆనందమైయ వాతవారణం నెలకొన్నది.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా కారులో నుండి బయటికి రాగానే అల్ మేరే జమాఅత్ సదర్ గౌ॥ హనీఫ్ అహ్మద్ గారు, సఫీర్ అహ్మద్ సిద్దీఖీ ముబల్లిఘ్ సిల్‌సిలా గారు హుజూర్ అన్వర్ కు స్వాగతం పలికారు. హుజూర్ అన్వర్ తమ చేతిని పైకి ఎత్తుతూ అస్సలాము అలైకుం అన్నారు.

ఆ తరువాత హుజూర్ అన్వర్ గారు మస్జిద్‌లోకి ప్రవేశించే ముఖద్వారపు గోడకు అమర్చినటు వంటి ఫలకరాయిపై ఉన్నటు వంటి పరదాను ప్రక్కకు జరిపి ఆ తరువాత దుఆ చేయించారు. దుఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మస్జిద్‌లో ఉన్నటు వంటి పురుషుల భాగంలోకి చేరుకున్నారు. ఆ తరువాత నమాజ్ జుహర్ మరియు అసర్‌లను కలపి చదువించారు. అలా ఆ విధముగా ఆ మస్జిద్ యొక్క ప్రారంభోత్సవం జరిగింది.

నమాజ్‌ల తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు గ్రంథాలయపు ప్రాంగణములోకి చేరుకొని ప్రెస్ కాన్ఫరెన్సను ప్రారంభించారు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు రాకముందే ఎలాక్ట్రానిక్, ప్రింట్ మీడియా, సోషల్ మీడియాకు చెందిన ప్రతినిధులు గ్రంథాలయ ప్రాంగణంలోకి చేరుకొని హుజూర్ గారి రాక కోసం ఎదురు చూడసాగారు.

**ప్రెస్ కాన్ఫరెన్స్:**

నేటి ఈ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో హాలెండ్‌కు చెందిన జాతీయ పత్రిక డె వాల్క్ స్కారంట్ ప్రతినిధి, రిజనల్ ఆన్‌లైన్ పత్రిక జోల్లే న్యూస్‌కు చెందిన ప్రతినిధి, ప్రాంతీయ టీ.వి చానల్ ఓమ్‌రోప్ ఫ్లేఓలాండ్‌కు చెందిన జర్నలిస్ట్ మరియు యూరో టైమ్స్ బెల్జియమ్ ప్రతినిధులతో పాటు ఇతర అన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

అందరి కన్న ముందుగా డె వాల్క్ స్కారంట్ ప్రతినిధి అయినా మిస్టర్ బెన్ వాన్ రైజ్ గారు అల్మేరే మస్జిద్ ప్రారంభోత్సవంను పురస్కరించుకొని అభినందనలు తెల్పారు. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు వారికి కృతజ్ఞతలు తెల్పినారు. ఆ తరువాత ఆ పాత్రికేయుడు ఈ విధముగా ప్రశ్నించెను. పాకిస్తాన్‌లో అహ్మదియ్యా జమాఅత్‌కు మస్జిద్ నిర్మించడం సాధ్యమవుతుందా?. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధాన మిచ్చారు. ఇస్లామీయ సాంప్రదాలను పోలినట్టి ఏ పనినైన చేయుటకు పాకిస్తాన్ చట్టాలు మాకు అనుమతివ్వివవు. అందుకే అక్కడి చట్టాల ప్రకారం మేము పాకిస్తాన్‌లో మస్జిద్‌లను నిర్మించలేము. అంతేగాకా ఈ చట్టము రూపొందించుటకు ముందు నిర్మించినటు వంటి మస్జిద్‌లను కూడ నేడు మేము మస్జిద్ అని పిలువకూడదు.

ఆ పాత్రికేయుడే మరల ఇలా ప్రశ్నించెను: పాకిస్తాన్‌లో గత సంవత్సరం నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈ నూతన ప్రభుత్వం అల్పాసంఖ్యాక మతస్థులకు ప్రయోజనం చేకూర్చవచ్చునని అనేకులు భావిస్తున్నారు. మరి కొందరు ఈ ప్రభుత్వం ఏ పనిని చేయాలన్న సమస్యలను ఎదుర్కొవలసి ఉంటుంది. ఎందుకనగా ఈ ప్రభుత్వాన్ని సమర్థించువారు అల్పా సంఖ్యాక మతస్థులకు వ్యతిరేకభావాలను కల్గి ఉన్నారని అంటున్నారు. కావున ఇప్పుడున్న ప్రభుత్వం మరియు పాకిస్తాన్‌లో మత స్వాతంత్ర్యమును గూర్చి మీ అభిప్రాయము ఏమిటి?.

అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానమిచ్చారు: ఒకవేళ మీరు పాకిస్తాన్ ప్రజల మనోభావాలను చూసినచో పాకిస్తానీయులు గొప్ప ధార్మిక వేత్తలని

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

**వ్యాస రచన పోటీ ఫలితాలు:**

భారతదేశంలో ఉన్నటు వంటి అహ్మదియ్యా విద్యార్థిని విద్యార్థులు, పురుషులు, మహిళలలో రచన సామర్థ్యాన్ని పెంపొందించుటకు ప్రతి సంవత్సరం నజారత్ తాలీమ్ ఖాదియాన్ వారు వ్యాస రచన పోటీలను నిర్వహిస్తున్నారు. కావున 2019-2020 వ సంవత్సరానికి గాను "హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి మార్గదర్శకాల వెలుగులో ఉత్సాహ భరిత ధార్మిక ప్రచారకుల బాధ్యతలు, విధులు" అనే అంశంను నిర్ణయించడం జరిగింది. ఈ వ్యాస రచన పోటీలో ప్రథమ, ద్వితియ, తృతియ స్థానాలను కైవసం చేసుకున్న వారి వివరాలు ఈ విధముగా గలవు.

ప్రథమ బహుమతి: గౌ॥ సర్వత్ నూర్ సయాద్ గారు. ఖాదియాన్.
ద్వితియ బహుమతి: గౌ॥ నజ్వా తారీఖ్ గారు. ఖాదియాన్.
త్రితియ బహుమతి: గౌ॥ ఫజాలా కౌకబ్ గారు. ఖాదియాన్.
ప్రత్యేక బహుమతి: గౌ॥ ఆయిషా సలీం గారు. పాలాకాడ్, కెరళ.

(నాజిర్ తాలీమ్, సదర్ అంజుమన్ అహ్మదియ్య, ఖాదియాన్.)

భావిస్తున్నట్లుగా మీరు గుర్తించెదరు. ఈ కారణం చేతనే పాకిస్తాన్ ప్రజలు పేరు మోసిన ఉలామాలు లేదా మౌల్వీలను అనుసరిస్తున్నారు. మస్జిద్‌ల పీఠాధి పత్యం ఉన్నటువంటి ఈ మౌల్వీల చేతిలో వాస్తవానికి ఎలాంటి రాజకీయ శక్తి లేకున్నను వారు తలచుకున్నచో ప్రజలను రోడ్లపైకి తీసుకరాగలరు. అందుకే అక్కడ ఏ పార్టీ అధికారంలోకి వచ్చినను వారు ముందుగా లెబరల్ అని ప్రకటించుకున్నప్పటికి ఆయా ప్రభుత్వాధికారులు మౌల్వీలకు భయపడు తుంటారు. ఎందుకనగా మౌల్వీలు తలచుకున్నచో ప్రభుత్వాలకు వ్యతిరేకముగా ప్రజలను రోడ్లపైకి తీసుకరాగలరు. అందుకే మౌల్వీల భయం ఉన్నంత వరకు వారు అనుకున్నది ఏదియును సాధించలేరు.

మరల ఆ పాత్రికేయుడే ఈ విధముగా ప్రశ్నించాడు. మీరు పాకిస్తాన్ వెళ్ళగలరా?. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానమిచ్చారు. హాఁ నేను పాకిస్తాన్‌కు వెళ్ళ గలను, కాని అక్కడ పూర్తిగా మౌనంగా ఉండాలనే నిబంధనతో వెళ్ళగలను. అక్కడి వెళ్ళినచో నేను ముసల్మానుడిని అని ప్రకటించుకోకూడదు. అంతేగాకుండా ఇస్లామీయ బోధనలకు చెందిన ఏ పనిని నేను చూయకూడదు. కావున అహ్మదియ్యా ముస్లిం జమాఅత్‌కు ఒక మార్గదర్శకుడిగా నేను ఆ దేశానికి వెళ్ళలెను. ఒకవేళ అక్కడి చట్టాలకు లోబడి నేను మౌనంగా ఉండవలసి వచ్చినచో నేను అక్కడికి వెళ్ళి ఏం ప్రయోజనము?.

మరల ఆ పాత్రికేయుడే ఈ విధముగా ప్రశ్నించెను. అక్కడి పరిస్థితులను మెరుగు పర్చుటకు మీ దృష్టిలో ఏమైన విధానాలు ఉన్నాయా?. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారిట్లు సమాధాన మిచ్చారు. అహ్మదీయులను ముస్లిమేతరులుగా ప్రకటించు చట్టం ఆ దేశంలో ఉన్నంత వరకు, ఆ చట్టం ఏమంటున్నదనగా, చట్టం ప్రకారముగా, రాజాంగ బద్ధముగా, అహ్మదీయులు ముస్లింలు కారు. మరియు ఆ చట్టానికి జియా ఉల్ హఖ్ మార్షల్ చట్టము రెజీమ్ తోడైనది. దీని వలన ఆక్కడి చట్టం ఇంకా కఠినముగా మారింది. అక్కడ మేము అస్సలాము అలైకుం అనకూడదు, మా మస్జిద్‌లను మస్జిద్ అని పిలువకూడదు. నేను ముందుగా తెల్పినట్లుగా అక్కడ ఏ విధముగాను, ఏ సంకేతముగాను తాను ముసల్మానుడిని అనే భావాలను బహిర్గతం చేయకూడదు. అందుకే ఇలాంటి చట్టాలు ఉన్నంత వరకు అక్కడ అభివృద్ధి చెందుతుందనే నమ్మకాన్ని ఏ విధముగాను కల్గి ఉండలేము. ప్రస్తుతం ఉన్నటువంటి ఏ రాజకీయ పార్టీకి గాని, లేదా ప్రభుత్వానికి గాని ఆ చట్టాన్ని రద్దు చేసే ధైర్యం లేదు.

ఆ తరువాత రిజనల్ ఆన్‌లైన్ పత్రిక జ్వెల్లో న్యూస్ పాత్రికేయుడు గౌ॥ రేన్ తునింగా గారు ఈ విధముగా ప్రశ్నించారు. ఇక్కడ హాలెండ్‌లో ఉన్నటు వంటి అహ్మదీయులను గూర్చి మీ అభిప్రాయమేమిటి?. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానమిచ్చారు. ఇక్కడ హాలెండ్‌లో ఉన్నటు వంటి అహ్మదీయులలో అధికులు రాజకీయ పరంగా ఆశ్రయం పొందుటకు వచ్చినవారే. అనగా పాకిస్తాన్ నుండి ఈ దేశానికి వలస వచ్చినవారే. వీరే గాకుండా మరి కొందరు సెరినామ్‌కు చెందిన అహ్మదీయులు కూడ ఉన్నారు. వీరు గతంలో డచ్ కాలని వలన ఇక్కడికి వచ్చారు. కాని ఎక్కువ మంది అహ్మదీయులు మాత్రం పాకిస్తాన్ నుండి వచ్చి ఇక్కడ ఆశ్రయం పొందిన వారే. మొత్తానికి అహ్మదీయులు ఇక్కడికి రావడానికి గల ముఖ్య కారణం ఇక్కడి ప్రభుత్వం మాకు మా ధార్మిక భావ స్వేచ్ఛను కల్పించాయి. ధార్మిక విధానాలపై ఆచరించుటకు, ఇక్కడ తమ మత ప్రచారం చేసుకొనుటకు అనుమతినిచ్చింది. ప్రస్తుతం ఇక్కడ ఉన్నటు వంటి అహ్మదీయులలో అనేకులు పాకిస్తాన్‌కు చెందినవారే. ఇక భవిష్యత్తును విషయంనకు వచ్చినచో అహ్మదియ్యా జమాఅత్ స్థాపకులు ఇస్లాం యొక్క స్వచ్ఛమైన బోధనలను ప్రజలకు పరిచయం చేస్తూ, ఇస్లాం స్వచ్ఛమైన బోధనలను వ్యాపింపజేయు ఉద్దేశంతో అవతరించారు. ఆ స్వచ్ఛమైన బోధనలు ప్రేమా, శాంతి, సౌభ్రాంతుత్వం. ఈ అంశాలపైనే మేము ప్రచారం చేస్తుంటాము. ఈ కారణం చేతనే కొన్ని సందర్భాలలో కొంత మంది డచ్ వారు కూడ జమాఅత్‌ను స్వీకరిస్తుంటారు. ఒక విధముగా చూసినచో ఇప్పుడు ఉన్నటు వంటి హాలెండ్ జమాఅత్‌కు అధ్యక్షులు కూడ డచ్ దేశానికి చెందినవారే.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఈ విధముగా తెల్పినారు: ధార్మిక విషయంలో ఎలాంటి ఒత్తిడి లేదని పవిత్ర ఖుర్‌ఆన్ బోధిస్తుంది. మరోవైపు ఏది మంచిది, ఏది చెడ్డది అనే విషయాన్ని ప్రజలకు విడమర్చి చెప్పమని ఆదేశిస్తుంది. ఒక ధార్మిక సంస్థ సభ్యుడిగా, ఒక ధార్మిక వ్యక్తిగా మేము మా ధర్మమును గూర్చి ప్రచారం చేయడం మా బాధ్యత. నచ్చిన వారు ఈధర్మమును స్వీకరించవచ్చును. ప్రజలు స్వీకరించెదరనే నమ్మకం మాకు ఉంది. కేవలం హాలెండ్‌లోనే కాదు. పూర్తి పశ్చిమ దేశాలకు చెందిన ప్రజలు తప్పకుండా స్వీకరించెదరు, వీరు కానిచో వీరి వారసులు లేదా వారి వారసులు ఇస్లాంను స్వీకరించెదరు. ప్రజలు ఇస్లాంను స్వీకరిస్తారనే విషయంలో, తమ నిజమైన సృష్టికర్త సాన్నిహిత్యం పొందుటకు వచ్చెదరనే నమ్మకం మాకు ఉంది.

వారి తరువాత మరోక ప్రాంతీయ టీ.వి చానల్ ఓమ్ రోప్ ఫ్లెఓలాండ్‌కు చెందిన పాత్రికేయుడు గౌ॥ మెన్నో హొనేబర్ గారు ఇట్లు ప్రశ్నించెను. ఈ రోజు మీకు చాలా ఆనందకరమైన రోజై ఉండవచ్చును?. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానమిచ్చారు. మీరు నిజమే చెప్పారు. మేము ఏ రోజు మస్జిద్ ప్రారంభోత్సవం చేసిన కూడ ఆ రోజు మాకు చాలా ఆనందమయముగా ఉంటుంది. నేటి ప్రసంగంలో కూడ నేను ఈ మస్జిద్ ప్రారంభోత్సవంను గూర్చి నా భావాలను, అభిప్రాయాలను వెల్లడించాను.

మరల ఈ పాత్రికేయుడే ఈ విధముగా ప్రశ్నించెను. మీరు మస్జిద్‌ను పూర్తిగా సందర్శించారా?. మస్జిద్‌ను గూర్చి మీ అభిప్రాయమేమిటి?. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానము నిచ్చారు. ఇప్పటి వరకు నేను ఈ నిర్మాణాన్ని పూర్తిగా సందర్శించలేదు. నేను కేవలం పైన ఉన్నటు వంటి మస్జిద్ ప్రాంగణంలోకే వెళ్ళాను. ఆ ప్రాంగణం చాలా బాగుంది. మొత్తానికి మా సదుపాయాల దృష్ట్యా మేము చాలా పెద్ద మస్జిద్‌ను నిర్మించలేము. పైగా కౌన్సిల్ కూడ మాకు పెద్ద మస్జిద్‌ను నిర్మించుటకు అనుమతినిచ్చేవారు కాదు. మేము ఈ ప్రాంతములో మస్జిద్ నిర్మాణం ప్రారంభించినప్పుడు మా జమాఅత్ సభ్యుల సంఖ్య తాలా తక్కువగా ఉండెను. కాని ఈ సంఖ్య పెరుగుతుందనే విషయం నాకు ఇక్కడికి వచ్చిన తరువాతే తెలిసింది. కావున ఒకవేళ అందరు ఇక్కడే ఏకమైనచో బహుశా సామూహిక నమాజ్ కొరకు ఈ మస్జిద్ సరిపోక పోవచ్చును. మొత్తానికి మస్జిద్ మాత్రం చాలా అందముగా ఉన్నది. ప్లానింగ్ ప్రకారముగా కూడ బాగుంది. ఈ మస్జిద్ మీకు ఎలా అనిపిస్తుంది? ఈ మస్జిద్ మీ ఆర్కటెక్చర్ డిజైన్‌కు అనుగుణముగా ఉందా ? అనే మీ ప్రశ్నలకు బహుశా నేను సమాధానము ఇవ్వ వలసి ఉండాలి అనుకుంటాను.

మరల ఆ పాత్రికేయుడే ఈ విధముగా ప్రశ్నించెను. మీరే స్వయముగా వచ్చి ప్రారంభోత్సవం చేయునంత ప్రాముఖ్యత ఈ మస్జిద్‌కు అంతగా ఏమి ఉంది?. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానమిచ్చారు. ఈ ప్రాంతములో తక్కువ సంఖ్యతో కూడిన ఒక చిన్న మా సంస్థ గలదు. అప్పుడప్పుడు నేను ఇక్కడికి వస్తుంటాను. చాలా కాలం తరువాత అల్లాహ్

తాలా మాకు ఒక నూతన మస్జిద్‌ను నిర్మించుకునే భాగ్యాన్ని కల్పించాడు. అందుకే ఇక్కడి జమాఅత్ సభ్యులు నేనే వచ్చి స్వయముగా మస్జిద్ ప్రారంభోత్సవం చేయాలని కోరుకున్నారు. జర్మనిలో కూడ మేము ప్రతి సంవత్సరం 4 నుండి 5 మస్జిద్‌ల వరకు ప్రారంభోత్సవం చేస్తుంటాము. నేను అక్కడి కూడ వెళ్ళుతుంటాను. వెళ్లవలసిన చోట్లకు వెళ్ళుతుంటాను. అలా అక్కడి స్థానిక అహ్మదీయులను కూడ కలుసుకునే అవకాశం లభిస్తుంది. వారిని ప్రోత్సహించినట్లు అవుతుంది. వారికి వారి జమాఅత్ ఇమాం పట్ల ఒక పటిష్ట అనుబంధం ఏర్పడుతుంది. ఫలితముగా వారికి వారి ఆధ్యాత్మికలో వృద్ధి చెందు అవకాశం లభిస్తుంది.

ఆ తరువాత యూరో టైమ్స్ బెల్జియంకు చెందిన ప్రతినిధి ముహమ్మద్ జీషాన్ గారు ఈ విధముగా ప్రశ్నించెను. ప్రస్తుత రోజులలో రాజకీయవేత్తలు, శాస్త్రవేత్తలు పర్యావరణ మార్పులను గూర్చి హెచ్చరించుటకు ప్రయత్నిస్తున్నారు. ఈ విషయంలో మీ అభిప్రాయమేమిటి?. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానమిచ్చారు: ప్రస్తుతం నెలకొంటున్న పరిస్థితుల దృష్ట్యా చూసినచో ప్రపంచములో పెరుగుతున్న జనాభ రీత్య అన్నిచోట్ల నిర్మాణ రంగ పనులు చేపట్టుతున్నారు. ప్రజలు నివాసముండాలి. అందుకోసమే చెట్లను నరికి వేయుచున్నారు. అడవులను కనుమరుగు చేస్తున్నారు. మొక్కల పెంపు కార్యక్రమము చేపట్టడం లేదు. ప్రత్యేకించి అభివృద్ధి చెందుతున్న దేశాలలో. వీటికి తోడుగా ప్యాక్టరీలు వదులుతున్న వాయి కాలుష్యం వలన కార్బాన్ డైయాక్సడ్ అధికమవుతున్నది. ఫలితముగా పరిసరాలన్ని ప్రభావిత మవుచున్నాయి. మరల నేను తెల్పినట్లుగా యుద్ధాల వలన కూడ ప్రభావిత మవుచున్నాయి. అనేక మంది విశ్లేషకులు ఈ విషయాలను వెల్లడిస్తున్నారు. మధ్య ఆసియా దేశాలలో నెలకొన్న యుద్ధాల వలన వాతవరణంలో కాలుష్యంతో పాటు ఎండ తీవ్రత కూడ పెరిగిపోతుంది. కావున ఇవన్నియు వాతవరణ లేదా పర్యావరణ మార్పులకు కారణాలు. నా దృష్టిలో కూడ ఇది కూడ ఒక కారణమే. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా తెల్పినారు. కావున మనం మొక్కలు నాటే కార్యక్రమాన్ని అధికముగా చేపట్టాలి. ఆపై కాలుష్యాన్ని తగ్గించుటకు కూడ ప్రయత్నించాలి. నేటి కాలంలో ఉపయోగించే ఆయుధాలు కూడ కాలుష్యానికి ఒక కారణం. వీటితో పాటు ఫ్యాక్టరీలు కూడ మరొక కారణం.

మరల ఆ పాత్రికేయుడే ఈ విధముగా ప్రశ్నించెను. డచ్ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ముసుగు మరియు బుర్ఖాలు ధరించకూడదనే ఆంక్షలను విధించినది. ఈ ఆంశంపై హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి అభిప్రాయమేమిటి?. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఈ విధముగా సమాధానమిచ్చారు. ఈ ఆంశంలో నా అభిప్రాయమేమనగా, ఎవరైన ఒకరు మా ధార్మిక సిద్ధాంతము మేరకు నేను ఇలాంటి దుస్తువులు ధరిస్తాను అని ప్రకటించుకున్నచో ప్రభుత్వాలు అట్టి విషయంలో జోక్యం చేసుకోకుండా ఉండాలి. ఇది ఇతర మతస్తుల ధార్మిక వ్యవహారాలలో తలదూర్చడం అనబడుతుంది. కెనడా పార్లమెంట్‌లో ఒక సిక్కు సభ్యుడు ప్రసంగించడం జరిగింది. ఆ ప్రసంగంలో వారు నాకు తలపాగ ధరించే హక్కు గలదు, ఒక యూదుడికి బుల్లి టోపి ధరించే హక్కు గలదు. క్రైస్తవులకు కూడ కొన్ని హక్కులు ఉన్నాయి. అదే విధముగా ముస్లిం మహిళలు ఎలాంటి బలవంతానికి గురి కాకుండా తామంతట తామే ముసుగును లేదా బుర్ఖాను ధరించాలని కోరుకున్నచో వారి నుండి ఆ హక్కును దూరం చేయకదదు.

మరొక పాత్రికేయుడు ఈ విధముగా ప్రశ్నించెను. ఇక్కడ నిర్వహిస్తున్న ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఒక్క మహిళ కూడ కనిపించడం లేదు. ఇందుకు గల కారణం తెలుసుకోవచ్చునా?. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానమిచ్చారు. ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మహిళలు ఎందుకు లేరు అనే విషయం నాకు తెలియదు. వాస్తవానికి జర్మనీ, అమెరికా, కెనడా వంటి దేశాలకు వెళ్ళినప్పుడు అక్కడి ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మహిళలు కూడ పాల్గొంటారు.

మరొక పాత్రికేయుడు ఈ విధముగా ప్రశ్నించెను. ఈ మస్జిద్‌కు మహిళలు రావచ్చునా?. మహిళలు పురుషులతో కలసి నమాజ్ సలుపవచ్చునా?. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానమిచ్చారు. మొదటి ప్రశ్నకు సమాధానమేమనగా, మహిళలు మస్జిద్‌కు వచ్చుటకు అనుమతి గలదు. రెండవ సమాధానమేమనగా ఈ మస్జిద్‌లో నమాజ్ సల్పుటకు కూడ వారికి అనుమతి గలదు. కాని మా ధార్మిక బోధనల అనుసారం పురుషులకు నమాజ్ సల్పుటకు ఏర్పాటు చేయబడినట్లే మహిళలకు కూడ నమాజ్ సల్పుటకు ఒక ప్రత్యేక ప్రాంగణంను మస్జిద్‌లోనే ఏర్పాటు చేయడం జరుగుతుంది. కొన్ని సందర్భాలలో ఈ ప్రాంగణాలు పురుషులతో ప్రాంగణాలతో పాటు కలసి ఉంటుంది. కొన్ని ప్రాంతాలలో పురుషులకు పై భాగంలో కేటాయించినచో మహిళలకు క్రింది భాగంలో కేటాయించడం జరుగుతుంది. మరి కొన్ని సందర్భాలలో పురుషులకు క్రింది భాగంలో, మహిళలకు పై భాగంలో ప్రాంగణాలు కేటాయించబడుతాయి. మా సిద్ధాంతము ప్రకారం స్త్రీ పురుషులు వేరు వేరుగా ఉన్నచో చాలా ఏకాగ్రతతో శ్రద్ధతో నమాజ్ సల్పవచ్చును.

మరల ఆ పాత్రికేయుడే ఈ విధముగా ప్రశ్నించెను. ముస్లిమేతరులు ఈ మస్జిద్‌కు వచ్చి ప్రార్థనలు చేసుకోవచ్చునా?. అందుకు సమాధానమునిస్తూ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా తెల్పినారు. ఇస్లాం స్థాపకులు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలంలో వారి వద్దకు నజ్రాన్‌కు చెందిన ఒక క్రైస్తవ బృందము వచ్చినది. వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో సంభాషించు చున్నప్పుడు వారు దేనినో అన్వేషిస్తున్నట్లుగా లేదా విశ్రాంతి కొరకు స్థలమును చూస్తున్న భావన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కు కల్గింది. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మీకు ఏమైనా కావలెనా?, అసలు విషయం ఏంటి? అని ప్రశ్నించారు. అందరు ఆ బృంద సభ్యులు మా ప్రార్థన సమయం ఆసన్నమైనది. బహుశా ఆ రోజు ఆదివారమై ఉండవచ్చును. కాని మేము మా ధార్మిక సాంప్రదాయము మేరకు ప్రార్థనలు చేసుకోవడం కోసం ఎక్కడా సరైన ప్రదేశంను పొందలేక పోవుచున్నాము అని తెల్పిరి. అప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మీరు మస్జిద్‌లో కూర్చొని ఉన్నారు. కావున మీరు మీ బోధనలకు అనుగుణముగా ఇక్కడ ప్రార్థనలు చేసుకోవచ్చును అని అనుమతినిచ్చారు.

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా తెల్పినారు. మస్జిద్ ఆరాధనల కొరకే నిర్మించబడుతుంది. ఏకేశ్వరుడు, వైభవోపేతుడైన దేవుడిని ఎవ్వరు ప్రార్థించాలనుకున్న వారికి ఇక్కడ ప్రార్థన చేసుకునేందుకు అనుమతి లభించును. ఇక్కడ విగ్రహాలు ప్రతిష్టించలేదు. కావున ఎవరైన ఏకేశ్వరుడిని ప్రార్థించ దలుచుకున్నచో నిశ్చింతగా ప్రార్థించుకోవచ్చును. అందుకోసమే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు కూడ తమ ఆచారం మేరకు ప్రార్థనలు చేసుకొనుటకు క్రైస్తవులకు అనుమతినిచ్చారు.

ప్రెస్ కాన్ఫరెన్స్ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మస్జిద్‌తో అనుసంధానమై ఉన్నటువంటి కార్యాలయాలను, మిషన్ హౌజ్ మరియు వివిధ ప్రాంతాలను సందర్శించారు.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 30 APR 2020 Issue No. 18.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

మస్జిద్ వైశాల్యము మొత్తము 1683 మర్బా మీటర్లు. ఈ ప్రాంతాన్ని డిసంబర్ 2012లో 2 లక్షల 76 వేల యూరోలకు కొనుటోలు చేయడమైనది. డిసంబర్ 2014లో ఈ ప్రదేశాన్ని జమాఅత్ పేరుపై రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది.

అక్టోబర్ 7, 2015 తేదిన హుజూర్ అన్వర్ తమ హాలాండ్ పర్యటణలో భాగంగా మస్జిద్ బైతుల్ ఆఫియత్‌కు శంకు స్థాపన చేశారు. సెప్టెంబర్ 2016 నుండి క్రమముగా నిర్మాణ కార్యక్రమములు ప్రారంభించడం జరిగింది. మస్జిద్ కొరకు నిర్మించబడిన మొత్తం ప్రాంతం 558 మర్బా మీటర్లు. ఈ మస్జిద్‌ను రెండంతుస్థులలో నిర్మించడం జరిగింది. మినార్ పొడవు 18.5 మీటర్లు. మస్జిద్ మధ్యలోని గోపురం కూడ పెద్ద ఆకృతిలోనే నిర్మించడం జరిగింది. ఫైబర్ గ్లాస్‌తో ఆ గోపురాన్ని నిర్మించడం జరిగింది. ఈ గోపురాన్ని అహ్మదియ్యా ఆర్కిటెక్ అండ్ ఇంజనీయర్ అసోసియేషన్ పాకిస్తాన్ వారు రూపొందించి పంపినారు.

మరొక బహుళ ప్రయోజన ప్రాంగణమును కూడ నిర్మించడం జరిగింది. మస్జిద్ మరియు ఈ ప్రాంగణంలో కలిపి సుమారుగా 200లకు పైబడిన ప్రజలు ఒకేసారి సామూహికముగా నమాజ్ సల్పవచ్చును. మరబ్బి హౌజ్ కొరకు 111 మరబ్బి మీటర్ల వైశాల్యంతో నిర్మించడం జరిగింది. ఇందులో మూడు బెడ్ రూములు, ఒక సిట్టింగ్ రూమ్, ఒకటి కిచెన్ రూమ్ గలదు. రెండు వాష్ రూమ్‌లు గలవు.

బహుళ ప్రయోజనం కొరకు ఉపయోగించునట్టి ప్రాంగణ వైశాల్యం 52.5 మర్బా మీటర్లు. నేల మట్టముపైనే ప్రాంతీయ జమాఅత్ కార్యాలయము, టెక్నికల్ ప్రాంతము, జమాఅత్ పరమైన వంటగది, సామాగ్రి దగి, నాలుగు మరుగుదొడ్లు, వజూ చేసుకోవడం కోసం తగిన ఏర్పాట్లు గలవు. అదే విధముగా మహిళల భాగంలో కూడ ఒక కార్యాలయము, నాలుగు మరుగుదొడ్లు, వజూ చేసుకోవడం కోసం తగిన ఏర్పాట్లు గలవు. మస్జిద్ ముందు ప్రాంతంలో పార్కింగ్ కొరకు స్థలాన్ని చదును చేయడం జరిగింది. ఈ మస్జిద్ నిర్మాణంలో 18 లక్షల 81 వేల యూరోలు ఖర్చు అయినాయి.

**మస్జిద్ ప్రారంభోత్సవంను పురస్కరించుకొని ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.**

మస్జిద్ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని మస్జిద్ ముందు భాగంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో పురుషులకు, స్త్రీలకు వేరు వేరుగా ఏర్పాట్లు చేయడం జరిగింది.

నేటి కార్యక్రమము ఒక ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకున్నది. అదేమనగా నేటి నుండి 64 సంవత్సరాలకు పూర్వము అనగా 1955వ సంuలో హాలెండ్ నేలమీద మొట్ట మొదటి జమాఅత్ మస్జిద్ " మస్జిద్ ముబారక్" ను డెన్ హాగ్‌లో నిర్మించడం జరిగింది. మరల 64 సంవత్సరాల తరువాత నేడు అల్మేరే నగరంలో జమాఅత్ అహ్మదియ్యా హాలెండ్ యొక్క రెండవ మస్జిద్ నిర్మించబడి ప్రారంభోత్సవం జరుపుకుంటుంది.

హుజూర్ అన్వర్ గారు రావడానికి పూర్వమే అతిథులందరు వారి వారి కుర్చీలపై ఆసీనులైయున్నారు. ఈ కార్యక్రమములో 85 మంది అతిథులు పాల్గొన్నారు. వారిలో అల్మేరేకు చెందిన డిప్యూటి మేయర్, వివిధ ప్రాంతాలకు చెందిన కౌన్సిలర్లు, ప్రభుత్వ కార్యాలయల ప్రతినిధులు, పోలీస్ విభాగం, సెక్యూరిటి విభాగానికి చెందిన ప్రతినిధులు, అల్మేరే హిందు కమిటి చైర్మన్, సిక్కు కమిటీకి చెందిన పెద్దలు, జేవిష్ కమిటీ కి చెందిన ప్రతినిధులు, డాక్టర్లు, ప్రొఫేసర్లు, టీచర్లు, న్యాయవాధులు, వ్యాపార వేత్తలు, మస్జిద్ బైతుల్ ఆఫియత్ అల్మేరే ఆర్కిటిక్‌లు, వివిధ శాఖలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

నిర్ణయిత కార్యక్రమము మేరకు 6 గంటల 10 నిమిషాలకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కార్యక్రమ ప్రాంగణంలోకి వచ్చారు. కార్యక్రమము ఖుర్‌ఆన్ మజీద్ పఠనముతో ప్రారంభించడం జరిగింది. అతాఉల్ ఖయ్యూమ్ ఆరిఫ్ గారు ఖుర్‌ఆన్ పఠనము చేసి, ఆయా సూక్తుల ఆంగ్ల అనువాదంను వినిపించారు.

ఆ తరువాత అందరి కన్న ముందు అల్మేరే నగర కౌన్సిల్ సభ్యులు టోన్ వన్ డీర్ బర్గ్ వారు తమ సంక్షిప్త సందేశాన్ని వినిపించారు. వీరు సోషలిస్ట్ పార్టికి చెందిన వారు. వారు తమ ఉపన్యాసంను ఈ విధముగా కొనసాగించారు. నేను అన్నింటి కన్న ముందుగా గౌరనీయులైన శాంతి ప్రదాత ఖలీఫాగారిని హాలెండ్‌లోనే అతి సుందరమైన నగరానికి ఆహ్వానిస్తున్నాను. నేను మా పార్టి తరుపున మీ జమాఅత్ సభ్యులందరికి శుభాకాంక్షలు తెల్పుచున్నాను. మీరు వివిధ దేశాల నుండి మరియు హాలెండ్‌లోని వివిధ నగరాల నుండి ఇక్కడికి వచ్చారు. నేడు ఈ కార్యక్రమములో పాల్గొన్న నాతోటి కౌన్సిలర్లకు కూడ అభినందనలు తెల్పుచున్నాను. నాకు తెలిసినంత వరకు అహ్మదియ్యా జమాఅత్ ఇమాం గారు అల్మేరేకు రావడం ఇది రెండవ సారి అనుకుంటాను. మొదటి సారిగా వీరు 2015లో ఇక్కడి వచ్చారు. ఆ సమయంలో వారు ఈ మస్జిద్‌కు శంకు స్థాపన చేశారు. ఈ నగరంలో ఇంతటి అందమైన భవనాన్ని నిర్మించి నందుకు నేను హుజూర్ గారికి అభినందనలు తెల్పుచున్నాను. అహ్మదీయులు ముస్లిం దేశాలలో అనేక సమస్యలను, బాధలను ఎదుర్కొంటున్నారు. అహ్మదీయులు శాంతి ప్రియులు, చట్టాలకు అనుగుణముగా నడుచుకునేవారు. కావున మీరు మేము అందరం కలసి " అందరిని ప్రేమించు - ఎవ్వరిని ద్వేషించకు" అనే నినాదంతో ప్రపంచములో విద్వేషాన్ని, ఈర్షను అంతమొందించు వారలము కావలెను.

**ఉపదేశము : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

**" మీరు నా ఈ మాటలను బహుశ ఎక్కడా విను భాగ్యము లేని ఒక వ్యక్తి వాగ్మూలాలుగా భావించి, ఆదర్శప్రాయముగా నిలుచునట్లుగా వాటిని ఆచరించుము......... ఒకవేళ మీరు ఇలా నడుచుకోలేక పోవుచున్నచో, ఆచరించలేక పోవుచున్నచో ఈ జమాఅత్‌లో చేరడం వెనుక ఉన్న మీ ఉద్దేశం ఏమిటో నాకు తెల్పండి?. నేను చాటు మాటు మార్పును ఆశించడం లేదు. బహిర్గతమైన మార్పును ఆశిస్తున్నాను." (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 125)**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz